పోల్కంపల్లి (సూగూరి) శాంతాదేవి

# ప్రతీక్ష



అయిదునిమిషాల క్రిందటే డ్యూటీలోకి వచ్చిన కానిస్టేబుల్ రాజయ్య కారు ప్రమాదం జరిగిన చోటికి పరిగెత్తాడు. కారులో ఉన్నతడు కొంచెం మెత్తని

వాడైతే అదరగొట్టి జేబులు నింపుకో వచ్చన్న ఊహతో హుషారుగా పరిగెత్తాడు. బాధ్యత విస్మరించే మానవుల్లో అతడూ ఒకడు. తను చేస్తూన్న పనికి సిగ్గుపడడు. తనకు తోడు తనలాంటివారు ఎందరో! విషసర్పాన్ని ఒంటరిగా చూడడంవల్ల కలిగే భయం పదిమందిలో ఉండగా కలుగదు.

ట్రాఫిక్ రద్దీగా ఉంది. రివ్వున దూసుకువచ్చే కార్లూ, రివ్వున వెళ్ళిపోయే సైకిళ్ళూ, రిక్షాలూ, తిరుగుతూన్న జనంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవించేదీ తెలియకుండాఉంది.

మలుపు తిరుగుతూ సడెన్‌గా ఆగిపోయిన కారునుండి ఇద్దరు యువకులు వెంటవెంటనే క్రిందికి దిగారు. కారు ముందు పడిపోయిన స్త్రీచుట్టూ జనం అప్పటికే గుమిగూడారు.

రాజయ్య హుషారు ఎగిరిపోయింది. ఆశ యిగిరిపోయింది. ఆ కారు ప్రొఫెసర్ సౌమిత్రిది. సౌమ్యప్రవర్తనుడనీ, ఉదాత్త హృదయుడనీ పట్టణంలో అతడికి మంచి పేరుంది. కారు నడుపుతున్నది అతడే.

చూసీ చూడనట్లు అక్కడినుండి నిష్క్రమించాడు రాజయ్య.

కారుముందు అచేతనంగా పడివున్నదామె. ఇంచుమించు పాతికేళ్ళ వయస్సు. సంస్కారహీనమైన కేశాలూ, మలిన వస్త్రాలూ, పాలిపోయిన ముఖమూ ఆమె దురదృష్టాన్ని అస్పష్టంగా సూచిస్తున్నాయి.

సౌమిత్రి బాగా ఆమెమీదికి వంగి పరిశీలనగా చూపులు బరుస్తూ, "అదృష్టం! దెబ్బ లెక్కువగా తగలలేదు. ఎడమచేతి వేళ్ళు మాత్రం చితికిపోయాయి. తెలివి కోల్పోవడానికి కారణం—బహుశః ఈమెది దుర్బల హృదయం కావచ్చు!" అన్నాడు.

అతడితోపాటు దిగిన ఇంగ్లీష్ లెక్చరర్ వేణు ఏదైనా హాస్పిటల్‌కి తీసికెళ్ళొద్దూ?" అంటూన్న అతడి మాటలతోపాటు—

"కాలమహిమ! కళ్ళు పైకెక్కాయి మానవులకు. మిన్నూ మన్నూ కనిపించదు, రెండుకాసులు జేబులో ఉంటే!"

"ఇదీ న్యాయం! ఇదీ పరిపాలన! సూటు బూటులో ఉన్నాడు కనుక ఊరికే వదిలేసి వెళ్ళాడు పోలీస్ వెధవ. మామూలు డ్రైవరయితే కేసుపెట్టడమో, నాలుగు కాసులు ఊడగొట్టుకోవడమో చేసేవాడు," అంటూన్న జనం మాటలు కూడా చెవిలో దూరి కలతపెట్టాయి సౌమిత్రిని.

"ఆఁ ఆఁ?...తీసికెళ్ళకపోతే ఎలా?" పరధ్యానంగా అన్నాడు చెదిరిపోతున్న గుంపువంక నిస్సహాయంగా చూస్తూ. తను జాగ్రత్తగానే నడుపుతున్నాడు కారు. ఆమె కారుప్రక్కగా నడుస్తున్నది—తూలిపడిందీ తెలియదు; కావాలని పడిందీ తెలియదు.

"కారులోకి పడదాము. మీ రా పక్క పట్టండి."

సౌమిత్రి చూపులు మరల్చాడు, ఆమె మీదికి. "ఈ బక్కచిక్కిన మనిషిని ఎత్తడానికి ఇద్దరు దేనికి? నేను చాలు." దృఢమైన తన హస్తాలతో ఆమెను పైకిలేవనెత్తి కారులో సీటుమీద పడుకోబెట్టాడు.

"మీ రామెను పట్టుకొని కూర్చోండి. నేను నడుపుతాను." స్టీరింగ్ ముందు కూర్చున్నాడు వేణు. స్టార్ట్ చేసి, "గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసికెళ్ళితే లేనిపోని గొడవ. ఏదైనా ప్రైవేటు డిస్పెన్సరీకి తీసికెళ్దామా?" అన్నాడు.

"అవసరంలేదు; గవర్నమెంటు హాస్పిటల్‌కే పోనివ్వు. అదే దగ్గిర. ఆలస్యం కాకుండా చేర్చవచ్చు ఈమెను."

"కేసు పెడతారేమో!"

"నేరం తరువాత శిక్ష పడాల్సిందే కదా? తప్పించుకొనే ప్రయ్నతం దేనికి?" నెమ్మదిగా అన్నాడు సౌమిత్రి.

వెంటనే మాట్లాడలేదు వేణు. సౌమిత్రిని ప్రొఫెసరుగానే గాక వ్యక్తిగతంగాకూడా ఎరుగును తను. ఆత్మవంచనా, లోకవంచనా అతడికి గిట్టని విషయాలు. కొందరుంటారు; మేడిపండు ఉపమానానికి సరిపోయేవారు. ఏ దైవిక శక్తిఅయినా లభ్యమై ఆత్మలను పరికించగలిగితే, పూలమాలలతో సత్కరింపబడుతూన్న మహానుభావు లెందరో బురదగుంటలోకి ఈడ్వబడే అవస్థ ఏర్పడుతుంది. సహజజీవనానికి దూరమై, మనసులోని లోపాలకూ, పాపాలకూ తెరవేసి పైకి సాధువుగా, సరళప్రవర్తనుడుగా కనప్డేలాగు ఉపాయంగా నడుచుకొంటారు. ఒకసారి సౌమిత్రి అన్నాడు: "నా గుండెమీద చేయివేసుకొని చెప్పగలను—నాది కళంకరహితమైన జీవితమని. అయితే ఏ పాపమూ చేయలేదని కాదు. తెలిసో, తెలియకో—తప్పులు చేయని మానవు డుండడు. కాని, నేరాన్ని అంగీకరించగల నిజాయితీ, నిబ్బరమూ నా కున్నాయి. నేరం చిన్నదైనా, పెద్దదయినా నేరస్థుడు శిక్షనుండి తప్పించుకోడానికి ప్రయత్నించడంతోటే అతడి ఆత్మపతనం ప్రారంభమౌతుందని గట్టిగా చెప్పగలను.

"మా అమ్మ మాయాదేవి నా చిన్నతనంలోనే ఉపదేశించింది—'నీ నేరాన్ని అంగీకరించగల గుండెధైర్యం లేకపోయిన్నాడు భగవంతుని ముందయినా నీ నేరాన్ని అంగీకరించి పరిహారం కోరు. అందులోనే నిష్కళంకం, నిర్మలం అయిన ఆత్మశక్తీ, నవచైతన్యమూ ఉద్భవించుతాయి,' అని. ఆమె ఉద్బోధమీదనే నా జీవితపు పునాది ఏర్పడింది. మీకెవరికైనా శక్తి ఉండి, నా ఆత్మను నగ్నంగా పరిశీలించండి. నేను సిగ్గు చెందాల్సిన ఒక విషయమూ మీకు చిక్కదు!" అని.

అపూర్వమైన వ్యక్తిత్వం సౌమిత్రిది.

ఈ సంఘటన యాదృచ్ఛికము, తెలిసి

చేసింది కాదు. దీనికి బాధ్యత వహించ వలసిన అవసరం లేదు. ఇదేమాట అంటే "తెలిసి తాకినా, తెలియక తాకినా నిప్పు నిప్పే!" అంటాడేమో సౌమిత్రి?

"ఇందులో మీ పొరపా ఉేమీ లేదని గట్టిగా చెప్పగలను. రోడ్డు ప్రక్కగా నడుస్తున్నదల్లా చటుక్కున కారు ముందుకు తూలడం నేను బాగా కని పెట్టాను." దృఢస్వరంతో అన్నాడు వేణు.

"కావచ్చు. కాని, అక్కడ జనం ఏమనుకొన్నారో వినలేదూ? ఇప్పుడు కాదని వాదిస్తే మరో నేరం చేసినవాడి నౌతాను లోకం దృష్టిలో."

ఆమె తల సౌమిత్రి తొడపై వున్నది. ఆమె సీటు నుండి జారిపోకుండా నడుం మీద చెయివేసి పట్టుకొన్నాడు సౌమిత్రి.

తల్లి మినహా ఏ స్త్రీతోటీ సన్నిహిత పరిచయం లేదు ఆ ముప్ఫయ్యేళ్ళ అవివాహిత బ్రహ్మచారికి. అతడికి చెల్లెళ్ళూ, అక్కలూ లేరు. మాయకు ముద్దుబిడ్డడు అతడొక్కడే.



కొందరి విజ్ఞాన వివేకాలూ, ఆత్మ నిగ్రహమూ కొన్ని సందర్భాలలో చిన్న విషయాలలోనే ఎందుకూ పనికి రావు—మహావృక్షాన్ని కూకటివేళ్ళతో పెకలించి వేసే ప్రచండమారుతము ఒక తుంగ మొక్కను ఏమీ చేయలేని విధంగా, మహా తెలిసినవాడి ననుకొంటున్న సౌమిత్రి, స్త్రీల విషయంలో ఏమీ తెలియనివాడు. ఈ కొత్త అనుభవం — ఈ అపరిచిత యువతి పరిచయం అతడిలోని అజ్ఞాత కవాటాన్ని తెరిచి, హృదయ ఫలకంపై వినూత్నమైన లోకాలను సినిమా రీలులా గబగబా తిప్పసాగింది. ఆ వేగంతో, అస్పష్టమైన ఆరాటంతో ఆ యువతి ముఖంలోకి చూడసాగాడు సౌమిత్రి. మబ్బు తెరల వెనుక అస్పష్టంగా గోచరమయ్యే చందమామలా, దౌర్భాగ్యపు జీవిత తెరలలో దాగిపోయిన ఆమె సహజసౌందర్యాన్ని కన్నార్పకుండా చూస్తున్నాడు. కొద్దిగా తొలగిన పైటనుండి ధగధగలాడే మాంగల్యాలు బయటపడ్డాయి. వివాహిత! ఒక్క నిట్టూర్పు విడిచి చూపులు తిప్పుకొన్నాడు సౌమిత్రి.

* * *

"మీరు కొంచెం మాట్లాడాలి," ఆమెకు తెలివి వచ్చాక, కాగితం కలం సిద్ధంగా పట్టుకొని, ఏదో వ్రాసుకోడానికి అడిగాడు డాక్టరు.

"ఏమిటో అడగండి." నొప్పి పెడుతూన్న వేళ్ళనూ, కట్టు కట్టిన నుదుటినీ తడుముకొంటూ అన్నది.

"మీ పేరు?"

"శ్యామసుందరి."

"ఈ ప్రమాదం ఏవిధంగా......"

గబుక్కున అందుకొన్న దామె, కిటికీ దగ్గర నిల్చుని తనవంకే నిశ్చలంగా, నిర్వికారంగా చూస్తూన్న సౌమిత్రి వంక కళ్ళు తిప్పి, "ఈ ప్రమాదానికి ఎవరినీ బాధ్యుల్ని చేయవద్దు. జీవితం బూడిద కణంలా నిస్సారంగా తోచిన ఆ నిష్ఠుర క్షణంలో అనాలోచితంగా నేనే..."

"సరే, సరే. ఈ మాటే గట్టిగా అన్నారంటే న్యాయస్థానంముందు దోషిగా నిలవాల్సి వస్తుంది మీరు." నవ్వుతూ అన్నాడు డాక్టరు.

"న్యాయస్థానం! హుఁ!" ఆమె పెదవి విరుపులో అపహాస్యమూ, అసహ్యమూ స్ఫురించాయి. "మనుషుల హృదయాలలోనే న్యాయానికి స్థానం లేనప్పుడు, ఇంక ఈ లోకంలో ఎక్కడున్నది న్యాయస్థానం. ఏ దోషం లేకున్నా శిక్ష విధించడానికి సిద్ధపడిన క్రూర రాక్షసలోకం! ఛీ!"

"విశ్రాంతిగా పడుకోండి. ఆవేశం తెచ్చుకొని శ్రమ పెట్టుకోవద్దు." ఆమె ముఖంలో ఉద్రిక్తత గుర్తించి వారించాడు డాక్టరు. వెళ్లిపోతూ సౌమిత్రిభుజంతట్టాడు నవ్వుతూ: "బతికిపోయారు" అంటూ.

"చూడండీ, మీకు..." బెరుగ్గా పలుకరించాడు సౌమిత్రి, ఆమెతో సంభాషణ ఎలాసాగించాలో తెలియక. తనకి తోడుగా ఎవరైనా ఉంటే ఇంత ఖంగారు పడేవాడు కాదు.

"మిమ్మల్ని క్షమార్పణ కోరుతున్నాను. జీవితం దుర్భరమనిపించి ఆవేశంతో జీవితం అంతం చేసుకోవాలని మీ కారు క్రింద పడ్డానేగాని, ఒక అమాయకుణ్ణి ఆపదలో ఇరికించబోతున్నానని ఆలోచించలేకపోయాను," అన్న దామె బాధగా.

సౌమిత్రి ఆమె మాట వినిపించుకొన్నట్లు లేదు. ఆమెతో వ్యవహారం ఎలా సాగించాలన్న ఆలోచన తెగనేలేదు. కిటికీ నుండి బయట ఎక్కడో చూస్తూ "మీకు... ఏమైనా..." అన్నాడు, ఎవరో అదృశ్య వ్యక్తితో మాట్లాడుతున్నట్లు.

"కాఫీ తెచ్చివ్వండి, చాలు." అతడి ప్రవర్తనకు లోలోపల ఆశ్చర్యపోతూ అన్నది, మర్యాదగా.

సాలెగూటినుండి బయటపడ్డ పురుగులా ఒక్క అంగలో బయటపడి నిండుగా శ్వాస తీసుకొన్నాడు సౌమిత్రి. 'ఏమిటీ అవస్థ? ఒక ఆడదానితో మాట్లాడటానికి ఇంత నీరసించి పోతున్నానేం?' అనుకొన్నాడు.

బజారులో కొత్త ఫ్లాస్కొకటి ఖరీదు చేసి, హోటల్లో కాఫీ పోయించుకు తెచ్చి ఇచ్చాడు సౌమిత్రి. అప్పటికి రాత్రి ఏడు అయింది. కాలేజీ నుండి తిన్నగా ఇంటికి వెళ్ళని తనకోసం సాయంత్రంనుండి అమ్మ ఎదురుచూస్తూ ఉంటుంది!

"నేను ఇంటికి వెడుతున్నాను. మా అమ్మ నాకోసం ఎదురుచూస్తూఉంటుంది మీకీ ఊళ్ళో ఎవరైనా ఉన్నారేమో, అడ్రస్ చెప్పితే వారికి కబురు జేస్తాను.'

శ్యామసుందరి అతడి చివరిమాట పక్కకు పెట్టి, గడుసుగా నవ్వింది — "ఎదురు చూసేది అమ్మే?" అంటూ.

"అమ్మే!" అమాయకంగా అన్నాడు ఆమె నవ్వును అర్థంచేసుకోలేని సౌమిత్రి

"శ్రీమతి అని చెప్పండి."

"ఇంకా గృహ ప్రవేశం చేయలే దామె." అప్పటికి తేరుకుని ఆమె నవ్వుతో తన నవ్వు జోడించి చెప్పాడు, "మీరు ఎడ్రస్ యిస్తే..."

"నేనీ ఊరికి కొత్త. ఇక్కడ తెలిసినవా రెవరూ నాకు లేరు. నేను ఇంటినుండి పారిపోయి వస్తున్న దాన్ని," సంకోచ రహితంగా, సహజ స్వరంతో చెప్పింది.

"అయితే..."

"నా బ్రతుకు నాకు సమస్య. మీరు కొంచెం అజాగ్రత్తగా కారు నడిపిఉంటే అది ఈపాటికి పరిష్కారమైపోయి ఉండేది." విచారంగా అంది, చేతి కందిన పెన్నిధి జారిపోయిం దన్నట్లు.

"నేను వస్తాను, అమ్మతో చెబుతాను మీ విషయం."

వెళ్ళిపోతున్న సౌమిత్రిని చూస్తూ, ఛలోక్తిగా నవ్వుకొంది శ్యామసుందరి. 'అయ్యో, పసివాడు!'

# 2

సౌమిత్రి కారు దిగి ఇంట్లో ప్రవేశిస్తూనే ఎదురువచ్చింది మాయ. "ఇంత రాత్రిదాకా ఎక్కడ తిరుగుతున్నావురా?''

అల్లరి చిల్లరి వేషాలు పనికిరావు మాయకు. హోటళ్ళకూ క్లబ్బులకూ వెళ్ళడం సుతరామూ ఇష్టపడదు. సెలవు రోజు కొడుకు ఇంట్లో ఉంటే త్రికాల సంధ్యతోటే ఆరోజు సార్థకమైనట్లు భావించే తల్లి ఆమె! ముప్పయ్యేళ్ళు రా వచ్చినా, మూడేళ్ళ బాలుడిపై ఉండే శ్రద్ధా, అధికారమూ ఆమె చేతిలో ఇప్పుడూ ఉన్నాయి.

"కాలేజీనుంచి వస్తున్నానమ్మా! ఒకామె కారుక్రింద పడిపోయింది. హాస్పిటల్లో చేర్చాను.''

"అయ్యో! అయ్యో! ఈ శని ఎక్కడ చుట్టుకొందిరా నీకు! ప్రమాద మేమీ లేదు కదా?'' అదిరిపోయింది మాయ.

"దెబ్బ లెక్కువగా తగల్లేదు. కులాసాగానే ఉంది. కాని...'' శ్యామసుందరి బరువేదో తన భుజాలమీద మోస్తున్నట్లుగా ఉంది సౌమిత్రికి. ఆమె సంగతి తల్లికి వివరించితే తను నిశ్చింతు డౌతాడు. "ఆమెకీ ఊళ్ళో ఎవరూ లేరట. తను ఇంటిసుండి పారిపోయి వస్తున్నా నని చెప్పింది.''

"ఆఁ! పారిపోయి వస్తున్నదీ? ఏ వయస్సుది?'' బుగ్గలు నొక్కుకొంది మాయ.

"పాతికేళ్ళు ఉంటాయేమో! పెళ్ళి అయినట్లుంది.''

"ఆడపిల్లకి ఏమి టా తెగువ! పాడు బుద్ధులు.''

తల్లి తేలిగ్గా వెల్లడించిన అభిప్రాయం సౌమిత్రిని నొప్పించింది. "కాదమ్మా, మనిషి మంచిదానిలా ఉంది. ఏదో బాధ తరుముతున్న ట్లుంది. కారుక్రిందపడి ఆత్మహత్య చేసుకోవాలనుకుందిట; కొద్దిలో తప్పిపోయింది కాని...''

ఈ సమాచారంవల్ల కలిగిన ఆశ్చర్యమూ, అసహ్యమూ తొలగిపోయి, జాలి పడిపోయింది మాయ. "అయ్యో! ఆడపిల్ల! ఏం కష్టాలొచ్చాయో?''

తిరిగి అంది మాయ: "హాస్పిటల్లో ఒక్క-దాన్నీ వదిలేసి వచ్చావా, ఈరాత్రి? ఆ అమ్మాయి కేమైనా కావలసివస్తే? భోజన మయ్యాక సీతిని వెంటబెట్టుకు పోయి అక్కడ ఉంచి రా; కులాసాగానే వుందన్నావు కదా! ఉదయం నేను వచ్చి సంగతి సందర్భాలు కనుక్కుంటాను. మనింటికి తీసుకువచ్చేద్దాం.''

మౌనంగా తలూపాడు సౌమిత్రి.

* * *

ఉదయం పదిగంటలకు ఇంటిముందాగిన కారునుండి శ్యామసుందరితో దిగిన మాయ "రావమ్మా!'' అంటూ ఇంట్లోకి నడిచింది.

ఇంటిచుట్టూ వున్న సువిశాలమైన తోటనూ, మధ్య అధునాతనంగా కట్టబడిన విశాలమైన రెండంతస్తుల మేడనూ చూస్తూ మాయను అనుసరించింది శ్యామసుందరి.

"కాస్సేపు విశ్రాంతి తీసుకో అమ్మా! పనిమనిషి వేడినీళ్ళు తోడుతుంది; స్నానం చేసి భోజనం చేద్దువుగాని,'' అని చెప్పి లోనికి వెళ్ళింది మాయ.

శ్యామసుందరి దృష్టిలో మాయా, సౌమిత్రీ ఏ దివ్యలోకాలనుండో దిగివచ్చిన దేవతలుగా కన్పట్టుతున్నారు. తొమ్మిది గంటలకు తల్లీకొడుకులు కలిసి వచ్చారు హాస్పిటల్ కు. తల్లిని అక్కడే దిగవిడిచి కాలేజీకి వెళ్ళిపోయాడు సౌమిత్రి. మాయ తనను ప్రశ్నించింది రెండే విషయాలు: శాఖ అడిగింది. చెప్పింది తను. "అయితే మా పిల్లవే!'' అంది, ముఖ మింతచేసుకొని సంబరంగా. "నీకు అభ్యంతరం లేకపోతే మాకు అతిథిగా కొన్నాళ్ళు ఉండవచ్చు,'' అంది. "అంతకంటేనా?'' అంది తను. అంతే, తనతో ప్రయాణం చేయించి తీసుకువచ్చింది మాయ. తనను గురించి తెలుసుకోవాలనిగానీ, తన విషయంలో అనుమాన సంకోచాలుగానీ ఆమె పెట్టుకొన్నట్లు లేదు.

సీతిని వెంటబెట్టుకు వచ్చింది మాయ. "అమ్మాయికి బాత్ రూం చూపించు. స్నానం చేశాక నాగదిలోకి తీసికెళ్ళు" అని ఆదేశించింది.

సాక్షాత్తూ శ్రీ మహాలక్ష్మే తమ ఇంటికి అతిథిరూపంలో వచ్చిందన్నంత సంబరంగా ఒకటేసందడి చేసింది మాయ. భోజనా లయ్యాక తాంబూలం వేసుకొంటూ అన్నది మాయ; "నీ ఇంటిలో ఉన్నట్లు ఉండు. నీ ఇష్టమొచ్చినన్నాళ్ళు ఉండు."

"కృతజ్ఞురాలిని. ఏ జన్మాంతర పుణ్య విశేషంవల్లనో మీ ఆదరాభిమానాలు ఈ ఆపద సమయంలో పొందగలిగాను;" మాయ కూర్చున్న చిరిచాపకు సమీపంలోనే కూర్చొన్న శ్యామసుందరి అంది.

"నీ కృతజ్ఞత మోయలేనమ్మాయ్ !" కృత్రిమపు ఆగ్రహం ప్రదర్శించింది మాయ. "మనిషికి మనిషి సాయం. ఆడపిల్లవు; ఆపదలో ఉన్నావని గ్రహించాను. మంచిమనసున్న ఎవరికైనా సాయం చేయాలనిపిస్తుంది. ఈమాత్రం భాగ్యానికి నానెత్తిన నీ కృతజ్ఞతాభారం పెట్టవద్దు" అని నవ్వుతూ అన్నది. కళగల ఆమె ముఖం, వివేకాన్ని వెదజల్లే ఆమె కన్నులూ, నమ్రసంభాషణా చూసి ముగ్ధురాలైపోయిన మాయ "మా ఇంటికి వచ్చేయి" అని ఆహ్వానించి ఊరుకొంది. ఆపైన, ఆమెగురించి ఏవిషయం విచారించడానికీ సాహసించలేకపోయింది. 'ఏమైనా చెప్పాలనుకుంటే ఆపిల్లే చెప్పనీ. నేనుమాత్రం అడగను' అనుకొంది...

వరమిచ్చిన దేవతవంక భక్తుడు చూసే చూపు చూస్తూ కూర్చొన్నది శ్యామసుందరి.

* * *

సౌమిత్రి స్నానం చేసి కంభావతి చుట్టుకొని పూజామందిరంలో ప్రవేశించాడు. పీటముందు సంధ్యావందనానికి అన్నీ

అమర్చిఉన్నాయి. అటువైపుద్వారంనుండి వెళ్ళిపోతున్న శ్యామసుందరి కనిపించింది. వెళ్ళి పీటమీద కూర్చున్నాడు సౌమిత్రి.

"ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయై
ర్ముఖై స్త్రీక్షణై
ర్యుక్తామిందు నిబద్ధరత్నమకుటాం
తత్వార్థ వర్ణాత్మికాం
గాయత్రీం వరదాభయాం కుశకశా
శ్శుభ్రం కపాలం గదాం
శంఖుంచక్ర మదారవింద యుగళం
హా స్తైర్వహంతీం భజే."


కన్నులు మూసుకొని గాయత్రీరూప కల్పనకు బదులుగా, నల్లత్రాచు కదలిక వలె శ్యామసుందరి వీపుమీద కదిలిన బారెడుజడను ధ్యానించాడు సౌమిత్రి. చప్పున తెప్పరిల్లి 'ఛ! నామనస్సీనాడు పెడదారి పట్టిందేమిటి?' అని లెంప లేసుకొని, మనసును గాయత్రియందు లగ్నం చేయటానికి ప్రయత్నించాడు.


సంధ్యావందనం పూర్తి గావించుకొని వంటగదిలోకి వెళ్ళాడు సౌమిత్రి. శ్యామసుందరి పీట వాల్చి, ఫలహారం ప్లేటు పెట్టి, కాఫీ కలుపుతూ, ఓరగంట వీక్షించింది సౌమిత్రిని. తలవంచుకొని గబగబా తినేస్తున్నాడు. 'ఎంత విచిత్రమైన మనిషి? ఒక్క ముక్కయినా మాట్లాడడేం?' అన్నట్లు ఉన్న దామె చూపు.

వంటమనిషి తాయారు, ప్రక్కగా నిల్చొని ఉంది. ఆమె సౌమిత్రితో అంది: "వంటపనుల్లో ఇంటిపనుల్లో ఆరితేరినట్లుంది పిల్ల. అవలీలగా చేసివేస్తుంది ఏ పనైనా. ఇటువంటి పిల్ల కోడలుగా వస్తే సుఖపడిపోతుంది మీ అమ్మ."

తల ఎత్తనేలేదు సౌమిత్రి. ఊఁ అని కూడా అనలేదు. ఎవరో తరుముతూన్నట్లుగా ఫలహారం ముగించి— "బాబూ, కాఫీ" అని, విస్తుపోయి అరుస్తున్న తాయారుమాట చెవిని పడనట్లు వెళ్ళిపోయాడు. "ఆడవాళ్ళంటే భలే సిగ్గుపడతాడమ్మా" అన్నది నవ్వుతూ, తాయారు.

కాఫీకప్పు తీసుకొని సౌమిత్రి గదిలోకి






వెళ్ళింది, శ్యామసుందరి. "కాఫీ తీసుకోకుండానే వచ్చేశారు!"

షర్ట్ చేతులు మడచి, ఆమె చేతినుండి కప్పు అందుకొన్నాడు సౌమిత్రి. అందుకొన్నప్పుడు చూశాడు వేళ్ళవంక. "దెబ్బలు పూర్తిగా మానలేదు. ఊరికే వదిలేశారు. మందు వేసి కట్టకూడదూ?" మెల్లగా అన్నాడు, కళ్ళెత్తి చూడకుండానే.

"ఈ గాయాలకు మందు పూసి మాన్పుకోగలను, కాని మనోగాయాలకు ఏం మందు పూయమంటారో చెప్పండి."

సౌమిత్రి మాట్లాడలేదు. కాఫీ త్రాగి, కప్పు యిచ్చివేసి, పోబోతున్న స్యామసుందరిని ఆపి అన్నాడు: "చూడండీ!"

"చెప్పండి."

"ఇంటి సంసారమంతా నెత్తిన వేసుకొని ఎందుకీ శ్రమ? మొన్న అయితే ఆసుపత్రినుండి వచ్చారా? విశ్రాంతి తీసుకోకుండా పనులన్నీ నెత్తిన వేసుకొని అలసిపోతే తిరిగి ఆసుపత్రిదర్శనం చేయాల్సివస్తుంది."

"బాగుంది. నన్ను ఒకచోట కూర్చోబెట్టి పూజ చేస్తారా? అయితే నేను బ్రతకలేను. ఏకాంతాన్ని ఆశ్రయించితే గడిచిన గాథలన్నీ ఈగల్లా ముసిరి నా మనసు కొరికేస్తాయి. నన్ను అపనీ ఈపనీ కల్పించుకోనీయండి. కాస్త మరిచినట్టూ అవుతుంది; కాలక్షేపమూ అవుతుంది నాకు;" సవినయంగా మనవి చేసుకొంది.

తలెత్తి ఒక్క క్షణంపాటు స్థిరంగా చూశాడు శ్యామసుందరి వంక. అభ్యంగనస్నానం చేసినట్లుంది. వదులుగా జడ వేసుకొంది. పూర్ణ చంద్రుని పరివేష్టించిఉన్న నీలిమొయిళ్ళవలె ఆమె ముఖచంద్రుణ్ణి

నల్లని ముంగురులు ముసిరి ఉన్నాయి. కాంతులీనే ఆమె కన్నులు నీలికలువల జంట! ఆమె కళ్ళల్లోనే అతడి చూపు నిలిచిపోయింది, గారడీ చేయబడినట్లుగా.

కొన్ని క్షణాలలోనే ఆమె ఆ గది నుండి వెళ్ళిపోయింది. కొన్ని క్షణాల పాటు తన గదిలో శంపాలత తళుకులీని పోయినట్లు అనుభూతి చెందాడు సౌమిత్రి. 'ఆమెను బాధ పెడుతున్న విషయమేమిటి? ఎందుకు ఇంటినుండి **పారి**పోయి వస్తున్నట్లు?' సందేహం పీడిస్తున్నా నోరు తెరచి అడగలేకపోతున్నారా తల్లీ కొడుకులు. ఆ ప్రశ్న వేసి ఆమెను బాధించినట్టు అవుతుందేమోనని భయపడుతున్నారు.

సాయంత్రం కాలేజీనుండి వచ్చిన సౌమిత్రి, కాఫీ తీసుకొన్నాక తోటలోకి వెళ్ళిపోయాడు. తోటపని అతడికి అతి ప్రియమైనది. తోటమాలి వెంకడు నామకార్థం ఉన్నాడు. బరువైన పనులు చేయవలసివస్తే అతడి సహాయం తీసుకొంటాడు సౌమిత్రి.

భూమి ఇంకా చల్లబడలేదు. మొక్కలకు నీళ్ళు తడపడానికి ఆలస్యముంది. తెల్లగులాబీ అంటు వేయడానికి భూమి త్రవ్వుతుండగా శ్యామసుందరి వచ్చిందక్కడికి. "నన్ను సాయం చేయమంటారా?"

"మీరు చేసే పనేముంది యిక్కడ?"

"చేయాలంటే ఎందుకు లేదూ? మీరు త్రవ్వండి; నేను మన్ను తోడి ఇవతల పోస్తాను." సౌమిత్రి . సమ్మతి కెదురు చూడకుండా వచ్చి కూర్చొంది శ్యామసుందరి. "పువ్వులంటే మీకు చాలా ప్రేమా?"

సౌమిత్రి, గలగల గాజులు చప్పుడు చేస్తూ మన్ను తీస్తూన్న ఆమె కోమలమైన హస్తమువంకే చూస్తూ "ప్రేమించని దెవరూ?" అన్నాడు.

"అందరూ ప్రేమించలేరు — ఇష్టపడతారేగాని. ప్రేమించడానికీ, ఇష్టపడడానికీ భేద మున్నది. ప్రేమలో ఆరాధన ఉంటుంది; ఇష్టపడడంలో ఆకాంక్ష ఉంటుంది. పువ్వును ప్రేమించేవారెవరూ త్రుంచడానికీ, వాసన చూడడానికీ ఇష్టపడరు."

"పువ్వును ప్రేమించేవారెప్పుడూ మంచి మనసు కలిగి ఉంటారని నా నమ్మకం;" మాటల సందడిలో ఆమె చెయ్యి సౌమిత్రి ఎత్తిన గునపంక్రింద పడి చిటికెన వేలు చితికింది. "అబ్బా" అన్నది.

"అయ్యో!" గునపం క్రింద పారేసి చటుక్కున ఆమె చెయ్యందుకొన్నాడు సౌమిత్రి. తన కంగారులో ఆమె చెయ్యి తన చేతిలో వణుకుతుండడం గుర్తించనే లేదు. రక్తం స్రవిస్తున్న చోట బొటనవేలితో ఒత్తి పట్టుకొని, తోటమాలిని కేకేసి పిలిచాడు. "చప్పున ఇంట్లోకి వెళ్ళి తెల్ల గుడ్డముక్క ఇప్పించుకొని, నీటిలో తడుపుకురా."

నిశ్చలమైన సరసిలో రాయిపడితే అలలు రేగి కంపించినట్లుగా, సౌమిత్రి తొందరపడి చేసినపని, నిశ్చలంగా వున్న శ్యామసుందరి ముఖంలో భావసంచలనం చెలరేపింది. అతడదేమీ గుర్తించినట్లు లేదు. ఆమె చేతిని పట్టుకొని వెంకడి రాక కోసం ఎదిరి చూస్తున్నాడు, ఆత్రంగా. సున్నితంగా అతడి చేతినుండి చేతిని విడిపించుకొని వెంకడు తెచ్చిన గుడ్డ కట్టుకోసాగింది శ్యామసుందరి.

"బాధ ఎక్కువగా ఉందా?" బాధను వ్యక్తపరుస్తూ అన్నాడు సౌమిత్రి.

"అబ్బో! భరించలేని బాధ! ... ఈ మాత్రందానికే అంత ఖంగారుపడిపోయారేం, ప్రొఫెసరుగారూ?" అల్లరిగా నవ్వింది శ్యామసుందరి. "వట్టి పసితనం, ప్రొఫెసరు పదవికి ఎంతమాత్రం తగరు! ఏమైనా అమ్మ కొంగుచాటునే రాణింపు!"

"ఏం చూసి అంటున్నారీమాట?" మహా అభిమానపడిపోతూ అన్నాడు.

అక్కడికి వచ్చిన మాయను చూసి, నవ్వుతూ, "నేను చెప్పాలా? అమ్మనే అడగండి," అంది.

అర్ధాంగితో జీవితానందాన్ని పంచుకోవలసిన ఈడులో ఉన్న కొడుకు అమ్మనింత అభిమానంతో, ప్రేమతో చూస్తూంటే ఏ తల్లి గర్వించదు! కొడుకు వంక మురిపెంగా చూస్తూ, విప్పారిన ముఖంతో అన్నది మాయ: "వాడికి అమ్మ నేర్పింది అంతవరకే. కొంగుచాటు సుఖమే వాడికిచ్చింది. నువ్వు కొంచెం శ్రద్ధ తీసుకొని లోకంలోకి తీసుకు రారాదూ, శ్యామసుందరి!"

"అబ్బో! అంత అమాయకులేం కాదు మీ అబ్బాయిగారు. వారి అమాయకమంతా ఆడవాళ్ళదగ్గరే ఉన్నట్లుంది! మీ కోడలొస్తే ఆ అమాయకం తనంతతానే తోక ముడుస్తుంది. అమ్మగారి కొంగు చాటునుండి వెళ్ళి ఆమెగారి కొంగు పుచ్చుకోవడం జరుగుతుంది."

వాళ్ళమాటలు వింటూంటే బిడియమనిపించింది సౌమిత్రికి. సిగ్గుతో తల ఎత్తలేకపోతున్నాడు. తల్లి అక్కడినుండి వెళ్ళిపోయాక తలెత్తి కోపంగా చూశాడు శ్యామసుందరి ముఖంలోకి. 'నువ్వొట్టి అల్లరిదాన వన్నట్లున్నావు!' అన్నట్లుందా చూపు.

"బాప్ రే! ప్రొఫెసరుగారికి నన్ను మింగేయాలన్నంత కోపం వచ్చినట్లుంది!" తమాషాగా పెదవి విరిచి నవ్వింది; "కోప్పడకండి, బాబూ! ఏదో సరదాగా అన్నాను!"

ఇద్దరూ కలిసి మొక్కలకు **నీళ్ళు** తడిపారు. పగలంతా కాలిన నేల నీళ్ళు తగలగానే కమ్మని వాసనలు వెల్లిగక్కసాగింది. ఎండ వేడికి సరసంగా వాలిపోయిన చెట్ల ఆకులు తిరిగి తెప్పరిల్లినాయి. విరుస్తూన్న పూవులతో, వెదజల్లబడుతూన్న విరితావులతో, మందమందంగా వీస్తూ మత్తెక్కిస్తూన్న మందమారుతంతో తోట కలకలలాడుతూన్నది.

అరగంటసేపు చేయిచేయి కలిపి పని చేయడంతో శ్యామసుందరిమాట ఎలా ఉన్నా–సౌమిత్రి హృదయంలో బెరుకూ, అపరిచితాభావం తొలగిపోయి, చిరకాల స్నేహానుభూతి ప్రభవిల్లింది! ఎలాంటి సంకోచమూ లేకుండానే ఆమెకు పనులు పురమాయించాడు.

"ఈ మొక్కకు తడి చాలలేదు; నీళ్ళిటు తీసుకురండి...దీనికి కాస్త ఎరువు వేయాలి; ఎరువు కుప్పనుండి కొంచెం తట్టలో వేసుకురండి...ఈ మొక్క వేసి రెణ్ణెల్లు అయింది.చీడపట్టిపోయింది, చివురు వేయకుండా. దీన్ని తీసివేసి మరో మొక్క వేయాలి రేపు..."

సంధ్య పడింది. చెట్లమీదికి చేరుకొన్న పక్షులు కలకల రొద చేస్తున్నాయి. చేతులూ, కాళ్ళూ కడుక్కుని సంధ్యావందనానికి వెళ్ళిపోయాడు సౌమిత్రి.

మరునాడు తోటపనికి సౌమిత్రితో హాజరుకాలేదు శ్యామసుందరి — ఏ పని కారణంగానో. మొన్న కనిపించని లోటేమిటో నేడు కనిపించింది సౌమిత్రికి. మొన్నటివరకూ ఒంటరిగా, ప్రేమగా తోటపని చేసుకుపోయిన సౌమిత్రికి గాజులు గలగల లాడే చెయ్యి తోడుగా లేకుండా చేయడం విసుగుగా, చిరాకుగా కనిపించింది.

నిన్న తీసివేయాలనుకొన్న మొక్కను పీకివేసి, మరోమొక్క వేయడానికి త్రవ్వుతున్నాడు సౌమిత్రి.

సౌమిత్రి గునపం శ్యామసుందరి చేతిమీద పడింది. 'అబ్బా!'

'అయ్యో!' గునపం క్రింద పడేసి చటుక్కున ఆమెచెయ్యి పట్టుకున్నాడు. ఆక్షణంలో అతడి చేతిలో చిక్కినది మృదులాతి మృదులమైన శ్యామసుందరి హస్తం కాదు; ఒక మట్టిపెడ్డ! నిన్న ప్రత్యక్షంగాని మధురానుభూతి ఏదో, అదృశ్యం మనసులో మెదలడంవల్ల కలిగింది. తన చేతిలో వున్నది మట్టిగడ్డ అన్నస్పృహే లేదతడికి.

ఈ పరిస్థితిలో శ్యామసుందరి అతడిని చూచివుంటే ఖచ్చితంగా తీర్మానించి ఉండేది—'ప్రొఫెసరుగారికి కొంచెం మతిభ్రమణంకూడా వున్నట్లుందని.'

## 3

ఒకనాటి మధ్యాహ్నం తన జీవిత చరిత్రను కథలా వినిపించింది మాయకు, శ్యామసుందరి.

"నాచరిత్ర ఏమిటో తెలుసుకోకుండా, నాగురించి ఎటువంటి సంకుచితభావాలకు తావీయక, సంకోచ రహితంగా మీ ఇంటిలో నాకు స్థానం యిచ్చినారంటే — మీ గొప్ప హృదయాలు చాటబడుతున్నాయి. మీయింటిలో నా కివ్వబడిన స్థానానికి నే నెంతవరకు అర్హురాల నన్నది ఆలోచించిచితే, మీ రేమీ పొరపాటుపని చేయలేదనిపిస్తుంది. నేను దురదృష్టవంతురాలినైనా నాచరిత్ర హీనమైనది మాత్రంకాదు!

"హైదరాబాద్ అంచునఉండే ఓ పల్లెటూరిలో నియోగికుటుంబం మాది. పాడిపంటలకు, సిరిసంపదలకు లోటులేని ఇల్లు. అన్నయ్య కరిణీకం చేసేవాడు. మానాన్న నా మూడోయేట స్వర్గస్థులయ్యారు. నేను కళ్ళు తెరవడమూ, మా అమ్మ కళ్ళు మూయడమూ ఏకక్షణాన జరిగాయి. మా వదిన ముక్త తన ఎనిమిదోఏటే వివాహమైనా, నా పుట్టుకతో అత్తవారింటి కాపురానికి వచ్చింది. అప్పు డామె వయస్సు పదమూడు. సత్సాంప్రదాయం నుండి వచ్చిన గొప్పింటిపిల్ల ఆమె. నా పన్నెండోఏడు వరకు ఆమెకు సంతాన భాగ్యం కలుగలేదు. నా పెంపకంవల్ల ఆమె కాలోటు తీరిపోయింది.

"నాకు పన్నెండోఏడు పడుతూనే అన్నయ్యను పోరుపెట్టసాగింది వదిన. 'వ్యక్తురాలు అయ్యాక పెళ్ళి చెయ్యడం మనింట్లోలేదు. శ్యామకు పన్నెండో ఏడు. మంచియిల్లు చూచి పెళ్ళిచేసేద్దాం. అత్తా మామా కాస్త మంచివా రైందీ కానిదీ




విచారించి మరీ యివ్వాలి. శ్యామ అల్లారు ముద్దుగా పెరిగినపిల్ల; కష్టానికి అలవాటు పడిందికాదు.' అన్నయ్య నవ్వుతూ 'శ్యామకు పెళ్ళి చేసి పంపేస్తే నువ్వుండగలవా, ముక్తా? నీ కడుపు నో నలుసు పుడితేనే అది పోయినలోటు తీరేది' అన్నాడు.

"'అయ్యో! ఇదీ బాగుంది కథ! ఆడపిల్లకు పెళ్ళి చేయకుండా ఎన్నాళ్ళని ఉంచుకొంటాము? లోకం భరించగలదా? ఎన్నాళ్ళు అయినా, ఎంత ప్రేమున్నా ఈ ఎడబాటు తప్పేది కాదు.' వదిన పైకి ధైర్యంగా అంటున్నా, కళ్ళు సజలాలు కావడం గుర్తించాను. వదినకి నేనంటే అంత ప్రేమ. మా ఎడబాటు ఇరువురికీ దుర్భరమైన విషయమే. మనసు లెంత బాధపడినా లోకసహజంగా తిరుగవలసినవారమే.

"మా ఊరికి నాలుగైదుమైళ్ళ దూరంలోనే ఉండే ఓ పల్లెలో రామారావుగారి కొడుకుతో నా పెళ్ళి నిశ్చయమైంది. సంప్రదాయానికీ, సంపదకూ మాకు తీసిపోని కుటుంబం. పెళ్ళికొడుకు–గోపీనాథ్. బి. ఎ. చదువుతున్నాడు. నా పెళ్ళి నిశ్చయమైందన్న శుభవార్తతోపాటు మరో సంతోషంకూడా అందించింది వదిన.

తనకు నెల తప్పింది! ఓ వైపు వేవిళ్ళతో పడుతూ లేస్తూ, ఓవైపు జరుగబోయే మా వియోగానికి చాటుగా కన్నీళ్ళు తుడుచు కొంటూ పెళ్ళి ఏర్పాట్లు ఘనంగా చేసింది.

"వివాహం వైభవంగా జరిగింది.

"వివాహం జరిగిన రాత్రి వదిన చీకట్లో కూర్చొని ఏడుస్తూండడం చూచి నిర్ఘాంతపోయాను. అన్నయ్య కూడా బయటగదిలో కళ దప్పిన ముఖంతో కూర్చొని ఉండడము చూసివచ్చాను. అన్నయ్యా వదినల ఖేదానికి నే నూహించిన అర్థం వేరు. ఇన్నాళ్ళూ ప్రాణప్రదంగా పెంచి, అత్తవారింటికి పంపి వేస్తుంటే, దుఃఖం ఎవరికి కలుగదు? గదిలో దీపం వెలిగించి వదినను సమీపించాను. వదిన కళ్ళు వాచివున్నాయి. నన్ను చేతుల్లోకి తీసుకొని 'విధి నిన్ను మోసగించకుండుగాక! మీ దాంపత్యం బంగారు పంట పండుగాక,' అన్నది గాద్గదికంగా.

"'ఏమి టొదినా? ఏడుస్తున్నావా? ఛ! నిన్ను విడిచి నేను మాత్రం ఎలా వెళ్ళగలను? నేను వెళ్ళనే వెళ్ళను. ఇక్కడే ఉంటాను.' వదిన చప్పున నా పెదవుల మీద వేలుంచి 'అలా అనొద్దు. వివాహిత అయిన స్త్రీకి అత్తింటి భాగ్యంకంటే పుట్టింటి భాగ్యం ఎక్కువ కాదు. నీ జీవితం రాణించేది అత్తమామల హద్దుల్లో, భర్త సేవలోనే. అత్తింటిని తిరస్కరించిన స్త్రీకి పుట్టింటి గారాలు అర్థవిహీనాలు.'

"'మరి, ఇన్ని చెప్పి నువ్వెందుకు ఏడుస్తున్నావొదినా?' వదిన నాకు సమాధాన మివ్వలేదు. తనలో తాను గొణుగు కొంటున్నట్లుగా అన్నది: 'అది ఎంత మాత్రం నిజం కాదు. ఎవరో చూడలేక పుట్టించిన మాట. లక్షణంగా వున్న పిల్లవాడు! అలా ఎన్నటికీ కాదు!'

"'ఏమంటున్నావొదినా!' అయోమయంగా అడిగాను, గుండెలు గుబగుబలాడుతూంటే. వదిన చటుక్కున నా పెదవులమీద ముద్దుపెట్టుకొని 'ఏం లేదు, ఏం లేదు. ఈ పసిడిబొమ్మను నీ మొగుడొక దేవతలా పూజించుకొంటాడట!' అని నవ్వుతూ లేచి వెళ్ళిపోయింది, మాట తప్పించేసి.

"ఒకనాటి ఉదయం వదిన నా చీర చూచి గదిలోకి తీసుకుపోయి, పీట వేసి కూర్చోబెట్టింది. గదిబయటికి వెళ్ళి అన్నయ్యను పిలిచింది. 'ఏమండోయ్! యిలా ఒకసారి రండి. వసంతం తీసుకుపోయి బావమరిది మీద చల్లిరావాలి!' అన్నది సంతోషాతిశయంతో. సిగ్గేసి ముఖం దాచుకొన్నాను చేతుల్లో. ప్రథమ యవ్వనంలో తొలి వసంతం అడుగిడబోతున్న మధురాతి మధురమైన ఘట్టం! తన పురుషునికి అంకితం కాబోతున్న కన్నెపిల్ల ఆనంద మాధుర్యాలు ఎలాంటివో భాషలో ఎలా రూప మివ్వను?

"సంధ్య వాలుతూండగా అన్నయ్య తిరిగి వచ్చాడు. వదిన నెత్తీ నోరూ కొట్టుకొని ఏడుస్తూ పరిగెత్తుకువచ్చింది నా గదిలోకి. 'మూడుముళ్ళూ పడడానికి ఒక నిముషం ముందు తెలిసినా, నీ జీవితం సర్వనాశనం కానిచ్చేదాన్ని కాదే! నీ జీవితంలో నిప్పులు పోసి పోయాడే నీ మొగుడు! వాళ్ళు వీళ్ళు గుసగుసలాడుకొంటూంటే ఏమో అనుకొన్నానమ్మా! ఇంత ఘోరం జరిగేది తెలుసుకోలేక పోయానమ్మా.' వదిన రాగాలు తీసి ఏడుస్తూంటే నా కొక్కటీ అర్థంకాక బెదురు చూపులు చూస్తూ చిత్తరువై కూర్చున్నాను. అన్నయ్య వచ్చి వదినను బలవంతంగా తీసికెళ్ళిపోయాడు అవతలికి. 'నిండు నెలల మనిషివి. హృదయం పగిలేలా ఏడుస్తావేం? ఆ పిల్లకు ధైర్యం చెప్పవలసిన దానివి, ముందే నువ్వు వశం తప్పి ఏడుస్తూ ఆ పిల్లను అదరగొడుతున్నావు, ముక్తా'' అంటూ.

"తరువాత తెలిసింది— నా భర్తకు పెళ్ళికి ముందే మతిచాంచల్యముండేదట. నెల్లాళ్ళయి ఎక్కడికో వెళ్ళిపోయాడనీ, ఎక్కడ తిరిగి చూసినా కనిపించడం లేదనీ, ఇంకా తిరుగుతూనే ఉన్నామనీ అన్నయ్యతో చెప్పి ఏడ్చారట మా అత్తామామానూ. 'పిల్లవాడిసంగతి తెలిసిఉండీ నా చెల్లెలి జీవితంలో నిప్పు లెందుకు పోశా' రని నిలదీశాడట అన్నయ్య. 'పెళ్ళయితే మతి కుదురుతుందని ఆశించాం కానీ, మొదటికి మోసమొస్తుందని అనుకోలేకపోయాం' అన్నారట. ఇంత జరిగాక ఎవరిని ఏమని ఏం లాభం? నా రాత అలా ఉంది!

"వారు తిరిగి వచ్చారన్న కబురుకోసం కొన్నాళ్ళు ఎదురుచూశాను. దినదినానికి నా ఆశ గగనకుసుమంలా కనిపించింది. మధుర రాగాలు మ్రోగవలసిన నా జీవన విపంచి మూగబోయింది. కాంతివిహీనమైన నా ముఖం చూస్తే వదిన మరీ బాధపడిపోతుందని నా దుఃఖాన్నంతటినీ లోపలే అణచుకొని పైకి మామూలుగా కనిపించడానికి ప్రయత్నించేదాన్ని. అయినా, వదినది స్త్రీ హృదయం. ఆడబిడ్డ హృదయం ఆమెకు కాక మరెవరికి అవగతమౌతుంది? లోపలే కుమిలిపోయేది వదిన. పనీ పాటా లేకుండా కూర్చొంటే నా దుఃఖం మరీ దుర్భర మనిపించేది. వదిన వద్దన్నా ఇంటిపను లన్నీ నేర్చుకొని ఎద్దులా చేసుకుపోయేదాన్ని. ఎప్పుడూ ఏదో ఒక పని కల్పించుకొని మనసును హృదయగతం కానిచ్చేదాన్ని కాదు. సాయంకాలాలలో తోటలవెంబడీ, దేవాలయాల వెంబడీ తిరిగేదాన్ని. ఆలయంలో వేణుగోపాలుని ముందు నిలిచినప్పుడల్లా చేతులు జోడించి మనసులో ప్రార్థించేదాన్ని: 'కృష్ణావతారంలో గోపికలు పురుషోత్తముడవైన నిలోనే తమ పురుషుణ్ణీ, బంధుమిత్రుల్నీ, సమస్తాన్నీ చూసి, నిన్ను ప్రేమించి, సేవించి, తరించారు. ఈ భక్తురాలు మానవమాత్రురాలు. నిన్ను ప్రత్యక్షంగా సేవించే అదృష్టం లేదు. నా పురుషునిలోనైనా నిన్ను చూచి సేవించి

తరిస్తాను. నా స్వామిని నాకు ప్రసాదించు, తండ్రీ!' రోజులు గడిచినకొద్దీ దేవుడికి చెవుడుందని తెలిసిపోయింది.

"నా జీవిత విషాద తిమిరంలో ఒక్క ఆనందకిరణం-వదిన కడుపున పుట్టిన వేణుమాధవుడు. వాడితో ఆడుతూ పాడుతూ ఈ లోకాన్నే మరిచిపోయేదాన్ని. వాడిని ఎత్తుకొని మురిసిపోతున్నప్పుడల్లా వదిన చాటుగా కళ్ళు తుడుచుకొనేది — తన ఆడబిడ్డ అలా పిల్లా పాపల్ని కని, బ్రతుకు పూలవనం చేసుకొనే అదృష్టం లేక పోయిందే అని!

"నెలలూ, సంవత్సరాలూ గడిచి పోతున్నాయి. వారు వస్తారన్న ఆశ అందరిలో తుడిచిపెట్టుకుపోయింది. గుండె రాయి చేసుకొని ఒక విధమైన యాంత్రిక జీవితానికి అలవాటుపడినా లోకులు కాకులయ్యారు, నా ప్రాణానికి. నా ఈడు పిల్లలు తమ అదృష్టాల్ని ముందుంచుకొని నా దౌర్భాగ్యాన్ని హేళన చేసేవారు పరోక్షంలో, ప్రత్యక్షంగా. బయటికి వెళ్ళానంటే ఏదో ఒక మాట నన్ను బాధించేది. చెవిని వేసుకొనే వచ్చేదాన్ని. 'ఓ మొగుడూ ముద్దూ ముచ్చట్లా? ఎండిన చెట్టు ఎంతో దాని బ్రతుకూ అంత!'— 'ఓ రానడమూ, పోవడమా? దాని కంత రాతెక్కడిది?' యిలాంటివే ఎన్నో భరించలేక ఒకనాడు పట్టుబట్టి కూర్చొన్నాను, నా అత్తగారింటికి వెళ్ళిపోతానని. వదిన ఎంతమాత్రం ఇష్టపడలేదు. 'నీ పుట్టింటిలోనే నీకింత మర్యాద జరిగినప్పుడు, అత్తిల్లెంభరిస్తుందమ్మా? భర్త లేనినాడు నీ అత్తింట్లో నీకెక్కడ ఆదరణ లభ్యమౌతుంది? లేనిపోని కష్టాలు నెత్తిన ఎత్తుకోవడమే అవుతుంది.'

"నరకయాతనలు పడినా అక్కడే వెళ్ళి చస్తాను. నేనిక్కడ ఒక్క క్షణం ఉండను.' ఒక రోజంతా నిరాహారంగా ఉండి వదినను ఒప్పించి అత్తిల్లు చేరాను. వదిన చెప్పింది అబద్ధం కాలేదు. మొగుడులేని దాన్నని ముండకంటే హీనంగా, చులకనగా చూశారు. నా మీద అందరికీ కసే ఎందుకో? ఆడపడుచులూ, తోడికోడళ్ళూ నా కంటపడేలాగు తమ భర్తలతో సరస సల్లాపాలాడ్డం, ప్రణయలీలలు నెరపడం సాగించారు. వీటన్నిటికీ అతీతురాలినైనా నా దురదృష్టజాతకం కారణంగానే, నా భర్త దేశాల పాలయ్యాడను నింద భరించరానిదై కత్తికోత పెట్టింది నా హృదయాన్ని. కడుపునిండా తినడం, శుభ్రంగా ఉండడం కూడా వారి దృష్టిలో నేరమే అయిపోయింది. ఉపవాసాలూ, పూజలూ పేరుతో తిండి తగ్గించేశాను.

"నన్ను చూసిపోవడానికి వచ్చాడు అన్నయ్య. చీపురుపుల్లలా అయిపోయిన నన్ను చూచి, ఉత్తరీయం అడ్డుపెట్టుకొని, వలవల ఏడ్చాడు. 'పువ్వులా పెంచిందే మీ వదిన, శ్యామా! కట్టెలా అయిపోయావేమమ్మా? అది చూచి భరించగలదా? ఏమి వ్రాత వ్రాశాడమ్మా, భగవంతుడు నీ నొసట?' దుఃఖావేగంతో విలపించాడు. చెల్లాయిని తీసుకుపోతానంటే మా అత్తా, మామా అభ్యంతరం పెట్టలేదు గాని, నేను రానంటే రానన్నాను. చస్తే వీళ్ళ గడప ముందే చస్తానన్నాను. కొడుకే పోయినప్పుడు కోడలితో అవసరమేమిటి మా అత్తగారికి? 'నువ్విలా రోజు రోజుకూ క్రుశించిపోయి, మా యింటిముందు చస్తే, మాకు అదో అపనింద. చచ్చేది అక్కడికే వెళ్ళి చావు,' అన్న దామె, ముఖమంతా మాడ్చేసుకొని. అన్నిటినీ మించిన కష్టం నింద-భరించలేక తిరిగి పుట్టింటికే వచ్చాను.

"రోజులు మామూలుగా దొర్లిపోతుంటే—ఇన్నాళ్ళ నా దుఃఖమయ జీవితానికి ఒక రూప మిస్తున్నారా అన్నట్లు-భర్త వెళ్ళిపోయి పన్నెండేళ్ళు అయిపోయింది; శాస్త్రరీత్యా సువాసినీ చిహ్నాలు తీసివేయాలంటూ కులపెద్దలనుండి ఆజ్ఞ వచ్చింది. ఆ విషయం విన్నదే తడవుగ వదిన నేలమీద పడి దొర్లి దొర్లి, ఎదలు బాదుకొని రోదించసాగింది. 'ఏమైనా నా కళ్ళముందు అలాంటిది జరుగడానికి వీల్లే' దంది. దానితో వెలివేసేదాకా పోయింది పెద్దల ఆగ్రహం. ఆనాటి సాయంత్రం పెద్దమనుషు లందరూ ఇంటిముందు అరుగు మీద సభచేశారు. పిల్లలు కలవాడివి, చెడిపోతావని బెదిరించారు. చివరికి అన్నయ్యా మెడలు వంచి వప్పించారు. అప్పటికే మూడురోజులనుండీ నిద్రాహారాలు లేని వదిన రాక్షసిలా వీధిలోకి వెళ్లింది-ఎప్పుడూ ఏ పెద్దమనిషి ముందుకూ వెళ్ళిన మనిషి కాదామె. ఆనాడలా అయిపోయింది. గొంతుచించుకొని అరచింది: 'దాని జీవితం అడవి అయ్యి అది ఏడుస్తుంటే తోడుగా మీ శిక్షేమిటి? దాన్ని ఈ రూపంలో కూడా మీ కళ్ళు చూడలేవా? మీకూ ఆడపిల్లలు లేరా? కులం వెలివేయడం కాదు; దేశంనుండి వెళ్ళగొట్టినా కూడా ఆ పిల్లజోలికి వెళ్ళడానికి వీల్లేదు.' ఆమె ఏడ్పులూ, పెడబొబ్బలూ ఎందుకూ సాగలేదు. చివరికి ఆ అమంగళదినం ఏర్పాటయిపోయింది.

"ఆ రాత్రి వదిన శోకం వర్ణనాతీతం. 'రేపటిదినం నేను చూడలేను. నన్ను తీసికెళ్ళి ఏ అడవిలోనైనా విడిచిరండి. దాని వేషం చూడలేనబ్బో!' అని ఒకసారీ, 'అందరం ఎక్కడికైనా వెళ్ళిపోదాం పదండి. బిచ్చమెత్తుకొని బ్రతుకుదాం' అని ఒకసారీ పరిపరివిధాల ఆక్రోసిస్తూ, రాగాలుపెట్టి ఏడుస్తూంది వదిన. తన ప్రాణాలన్నీ నిలిపి తన చేతులతో అందంగా తయారుచేసుకొన్న బొమ్మను తన కళ్ళముందే చెయ్యి విరిచేసి, రంగు తుడిచేసి, నానా వికారం చేస్తూంటే ఏ హృదయం సహించగలదు?

"'ఏ నేరానికి నే నీ శిక్ష భరించాలి?' నాలో సంఘర్షణ బయల్దేరింది. నా మనసందుకు తీవ్రంగా ఎదురు తిరిగింది. ఆలోచించాను - ఆలోచించాను. చివరికి ఇంటి నుండి ఎక్కడికయినా పారిపోవడానికి

ంటల సమయం. 'ఏమైనా చెప్పండి
ంట్రుకలు తీయడానికి నేనొప్పుకోను.'
దిన ఏడుస్తూంది. 'వదినా! ఆ దుర్దినం
కరాదు, వెళ్ళిపోతున్నాను. తిరిగి
రాస్తానో, లేదో?' కిటికీనుండి ఒక్కక్షణం
హచి కళ్ళు తుడుచుకొని కదిలాను.

"ఇల్లు విడిచి ఆరునెలలు అవుతూంది.
డుగు వేసినచోట వేయకుండా తిరిగాను.
క్షేత్రంలోనో, ఏ బస్‌స్టాండ్‌లోనో, ఏ
ల్వే స్టేషన్‌లోనో ఓ బిచ్చగాడు కని
ంచినా, ఓ పిచ్చివాడు కనిపించినా, ఓ
సాయి కనిపించినా నా భర్త ఏ రూపం
నైనా కనిపించకూడదా అనిపించేది.
ంటినుండి కదిలినప్పుడు నా భర్త ధ్యాస
మాత్రం లేదుకాని, తర్వాత అనిపిం
ది. ప్రతి మనిషినీ పరిశీలనగా వెదికేవి
ా కళ్ళు. అదృష్టవశాత్తూ అతడు కని
ంచినా నేను గుర్తు పట్టేదాన్నో కాదో!
తడిని పెళ్ళిలో చూచిందే. పెళ్ళిపీటల
ద, ప్రయత్నపూర్వకంగా ఎత్తిన కళ్ళు
ప్రయత్నంగా క్రిందికి వాలిపోతుంటే,
సిగ్గు దొంతరలలో అతడిని ఏమంత పరి
లనగా చూచిఉంటాను? అతడు తారస
డినా దక్కించుకోవడం అసంభవమే.

"కొన్నాళ్ళక్రింద ఈ నగరం వచ్చాను.
ప్పటికి వంటిమీది ఆభరణాలన్నీ అయి
యాయి, మాంగల్యం మినహా. మూడు
జులనుండీ ఆహారం లేదు. జీవితానికి
క్ష్యమూ, నడవడానికి గమ్యమూ లేవు.
త్కృష్టజీవి మానవుడినుండి మురికిలో
వించే అల్పప్రాణివరకూ ప్రీతిపాత్ర
నదీ, విలువైనదీ అయిన జీవితేచ్ఛ
రుగాలికి రేగిపోయే బూడిదకణంలా
చిపోయిన ఆ క్షణంలో జీవితానికి
గింపు కోరి ఎదురుగా వస్తూన్న కారు
ంద పడ్డాను.

"భవిష్యత్తు ఎలా ఉన్నదో? ఏం ప్రసా
ంచదలిచి భగవంతుడా ప్రయత్నం
ఫలం చేశాడో తెలియదు."

శ్యామసుందరిని ఒళ్ళోకి లాక్కొని గాద్గ
దికంగా అన్నది, ఆమె శిరసుమీద
చెయ్యుంచి: "మంచి మనసుల్ని ఎప్పుడూ
వంచనచెయ్యడు. నీ అన్వేషణ నిష్ఫలం
కాదు. నీ భర్త నిన్ను చేరుతాడొక
నాటికి."

"అమ్మా!"

గది వెలుపలినుండి సౌమిత్రి పిలుపు
విని గతుక్కుమంది శ్యామసుందరి.
"ఆయన విన్నారేమో నా కథ! మగణ్ణి
వెతుక్కొంటూ వస్తున్నదాన్నని...ఏమను
కొన్నారో! ఛీ!" సిగ్గుతో ఎర్రబడింది
ఆమె ముఖం.

సౌమిత్రి వినడమే కాదు; ఒకటిరెండు
సార్లు పంచచెరుగులో కళ్ళు తుడుచు
కున్నాడు కూడా. మాయ వచ్చి, అతడికి
పీట వేసి, అన్నం వడ్డిస్తూ, "ఆ ముఖంలో
ఆ పవిత్రత ఊరికేరాదు. నేనప్పుడే అను
కొన్నాను, ఆ పిల్లది గొప్ప మనస్సని.
మన హైందవస్త్రీల పాతివ్రత్యం ఎలాం
టిదో చెప్పడానికి ఒక్క శ్యామసుందరి
చాలు. అతడినుండి వీసమెత్తు సుఖం
పొందకపోయినా, అతడిమూలంగా అన్ని
కష్టాలూ, అవమానాలూ పడినా, అతడి
కోసమే పరుగులు పెడుతున్నదామె
మనసు," అన్నది. మన ఇంటికి వచ్చింది—
మామూలు మనిషికాదు మణి! అన్నంత
సంబరంతో.

# 4

శ్యామసుందరి కంఠం శ్రావ్యంగా
వినవస్తూంది, మాయ గదిలోనుండి. ఆమె
కంఠంలో శ్రీకృష్ణలీలలు దర్శిస్తున్నాడు
సౌమిత్రి.

యమునాతటిలో శ్రీకృష్ణచంద్రుని
జగన్మోహనమైన వంశీగానానికి పరవశలై
గోవులకు మేతలువేస్తూ, వేస్తూనే; కళ్ళకు
కాటుక సరిగాదిద్దకుండానే; అత్తమామలు
పతిసుతులు అడ్డగించినా లెక్కించక పరి

సందర్శనాపేక్షతో.

తన వేణుగానంతో గారడీచేసిన గోపికా
మానసచోరుడైన హరి ఏమంటున్నాడు?
నంగనాచి! "ఈ రాత్రివేళ తగునా మీ
కీ సాహసం? బంధుమిత్రులు ఏమందురు?
భర్త కురూపి అయినా, పామరుడయినా,
రోగిఅయినా విడుచుట మర్యాదగాదు
స్త్రీకి. ఇంటికి వెళ్ళండి!"

కన్నీరు కాల్వలు కట్ట, మత్తభృంగాల
వలె ఆయన చరణప్రసూనాలపై వాలి
పోయారు గోపికలు. "పతి పుత్రాదు
లందరూ నీలోననే ఉన్నారని భావించి
నిన్ను చేరడం అన్యాయం కాదు. నీ కృపా
వీక్షణం లేక, నీ అధరామృతపానం
చేయక నిలువలేము. బ్రతుకలేము."

గోపికల దీనాలాపాలు విని జాలిపడి
తన కౌగిలిలోకి తీసుకొని ఊరడించాడు
మురళీధరుడు.

చిక్కి, చిక్కక చిక్కులు బెట్టే చక్రి
అంతలోనే అంతర్హితుడయ్యాడు.

'అదే నందనందనుండంతర్హితుడయ్యెం
బాటలీ తరులార పట్టరమ్మ'

అంటూ దిక్కులు వెదకపోయారు గోపికా
రమణులు. ఒక చోట కొమ్మకు పువ్వులు
కోసినట్లుగా, ఒకచోట రమణితో రమించి
నట్లుగా, మరొకచోట ఇంతితో ఆడినట్లుగా
వివిధ రీతుల భ్రమింపజేశాడు హరి.
చివరికి జగన్మోహనావతారుడై వారి
మధ్య నిలిచాడు.

ప్రాణం లేచివచ్చింది గోపికలకు.
చుట్టూ చేరారు, "ఇంతసేపు ఎక్కడికి
వెళ్ళినావు, ప్రాణనాథా!" అంటూ. ఒకతె
కేలందుకొంటే, ఒకతె పాదములకు ప్రణ
మిల్లింది. ఒక భామ కనుబొమలు ముడిచి
దండింపు చూపులు చూస్తూఉంటే, మరొక
తరుణి ఎంతచూచినా తనవితీరని హరి
మనోహరాకృతిని తిలకిస్తూవుంది.

అందరినీ తన కౌగిటజేర్చి అలుక
తీర్చాడు లీలాకృష్ణుడు.

నుండీ ఇరవయ్యేళ్ళుగా ఎస్టేట్ వ్యవహారాలు నమ్మకంగా నిర్వహిస్తూన్న గుమాస్తా శేషప్ప, నిన్న వెళ్ళాడు, రేవతిని తీసుకురావడానికని.

సాయంకాలం మాయా, శ్యామసుందరీ వరండాలో నిల్చొనిఉన్నారు, వారి రాకకోసం. శ్యామసుందరికి, సౌమిత్రికి కాబోయే భార్య–మూగపిల్ల ఎలా ఉంటుందో చూడాలనే కుతూహలం మధికంగా ఉన్నది. "ఈ అయోమయపు మనిషికి మూగపిల్ల భార్య! వారి కాపురం బ్రతికుంటే చూడకపోను," అని నవ్వుకొంది.

పోర్టికోలో ఆగింది కారు. ముందు తలుపు తెరుచుకొని సౌమిత్రీ, శేషప్పా దిగారు. వెనుకనుండి రెండుజడలమ్మాయి దిగింది. నిలబడివున్న సౌమిత్రి మెడమీది నుండి చెయ్యి వేసి వయ్యారం ఒలికిస్తూ నడక సాగించింది. భుజంమీద 'నిలువను మొర్రో' అని మొత్తుకొంటూన్న పైటని నిర్లక్ష్యంచేస్తూ. సన్నగా, పొడుగ్గా ఎర్రగా ఉంది. పరికిణీమీద ఓణీ వేసింది. రింగులు చుట్టుకొన్న రెండు పొట్టిజడలు; కాటుక దిద్దుకున్నా అందంగా కనిపించే పెద్ద కళ్ళు; ఒంటిరంగుతో కలిసిపోయిన చిన్నగా పెట్టిన ఎర్రని బొట్టు; ఆ కళ్ళు రెండూ సీతాకోక చిలుకలు; కళ్ళు చిత్రంగా కదులుతూంటాయి.

"ఓసి, నీసిగ్గు కాలిపోనూ! ఇంకా చిన్న పాపవేమే! బావను వాటేసుకొని నడుస్తున్నావు? రేపొద్దున వాడు నీ మొగుడయ్యాక చెబుతాడులే నీపని!" చిరుకోపాన కసిరింది మాయ.

రేవతి కిలకిలా నవ్వి బావను వదిలి మాయను కౌగలించి ఊపేసింది, "ఆ–ఆ–ఆ" అంటూ. 'ఆ' తరువాత 'త' రాకపోయినా కసి అంతా 'ఆ'కే చేర్చి పెద్దగా అరిచింది.

అపరిచితమైన ఆ పిల్ల మూగధ్వనికి పట్టరాని నవ్వు వచ్చేసింది శ్యామసుందరికి. మూతికి కొంగు పెట్టుకొని నవ్వసాగింది.

రేవతి తన పెద్దకళ్ళను యింకా పెద్దవి జేసి శ్యామసుందరిని పైకీ క్రిందికీ, క్రిందికీ పైకీ చూసింది తమాషాగా.

"ఏం, తల్లీ! బొమ్మ గీస్తావా ఏమిటి, నన్ను? అలా చూస్తున్నావు?" గుక్క తిప్పుకొని అడిగింది శ్యామసుందరి.

"ఊరుకో అమ్మా! తన నెవరైనా వెక్కిరిస్తున్నా రని తెలిస్తే మింగేసేంత కోపం వస్తుంది దీనికి;" నాటుగా మందలించింది మాయ.

అప్పటికే ఎర్రబడ్డ రేవతి కళ్ళు చూచి అక్కడినుండి వెళ్ళిపోయింది శ్యామసుందరి. లేని పని కల్పించుకొని అందులో జొరపడింది. మాయ వచ్చి, "దానికి నోరు లేదని ఒకటేకాని, పుట్టెడు గుణా లున్నాయమ్మా. కోపంరానీ, వాత్సల్యం కలుగనీ పైకే కనబర్చేస్తుంది–దాపరికం లేకుండా. మూగపిల్ల ఏంచేస్తుందని అలక్ష్యం చేయవద్దు. కోపం వచ్చిందంటే హరిబ్రహ్మాదులు దిగివచ్చినా పోగొట్టలేరు. అందుకని, కాస్త జాగ్రత్తగా మసలుకో," అన్నది.

"తెలుసుకొన్నాను ఆ పిల్ల తత్వం!" మెల్లగా జవాబిచ్చింది శ్యామసుందరి. పనిచేస్తున్నదీ అన్నమాటేగాని చీకాకు పడిపోతున్నది మనసు. 'ఏమిటీ, ఆ పిల్లను చూడగానే పరిహాసానికి దిగింది తాను! సవతి మాత్సర్యంలాంటి దేమీ కలుగలేదుకదా?' సిగ్గుతో పణికిపోయింది.

## 6

కొన్నాళ్ళనుండి అనుకొంటున్నది మాయ, బాబా ఆశ్రమానికి వెళ్ళి రావాలని. నగరానికి వెలుపల హనుమద్దేవాలయం, దానికి సమీపంగా బాబా ఆశ్రమం ఉన్నాయి. సన్యాసి ఎక్కడివాడయిందీ, ఏమీ తెలియనట్లే, బాబా గురించి ఏమీ తెలియదు. అయితే, పూర్వాశ్రమంలో ఆయన మామూలు మనిషి కాదనడానికి ఆయన ఆంగ్లంలో మంచి పాండిత్యం కలిగిఉండడం, ఇతర విషయాల్లోకూడా విజ్ఞత వ్యక్తపరచడం చూస్తే అనిపిస్తుంది.

ఆయనదగ్గర మంత్రతంత్రా లున్నాయని పుకారు ఉన్నది, కాని నిదర్శనగా ఎవరూ చెప్పరు. బాబాకూడా అతి సాధారణ వ్యక్తిగా కనబడతారు. సిరి కలగాలనీ, రోగాలు తొలగాలనీ ఆశించివస్తే, జ్ఞానబోధచేసి పంపుతారుగాని, ఏ మహాత్వమూ ప్రకటించుకోరు. 'నివురు కప్పిన నిప్పు'అని, 'నిగూఢ వ్యక్తి' అని ఎవరైనా అతడి సహచర్యంలో నలిగినవారు అంటే, అందుకు కారణం, ఒకరిద్దరి విషయంలో ఆయన అటువంటి మహత్వం ప్రకటించడమే. మరణయాతన అనుభవిస్తూ మృత్యుగహ్వరంలో చిక్కుకొన్న ఒక నిర్భాగ్యుణ్ణి తీసుకువెళ్ళి మొండిగా ఆయన పాదాల దగ్గర పడవేశారు అతడి బంధువులు. కొన్ని నిముషాలు రోగి ముఖంవంక మౌనంగా చూస్తూండిపోయారు బాబా. కన్నులు చెమర్చే బాధ రోగిది. విభూతి చేతికి తీసుకొని, కన్నులు మూసి కొన్ని క్షణాలు ధ్యానం చేసి, రోగి నుదుట దిద్దారు. మరునాటికల్లా అతడు సంపూర్ణారోగ్యంతో తిరుగాడాడు! కూటికిలేని నిర్భాగ్యు డొకడు చెట్టుకు ఉరిబోసుకోబోతున్న తరుణంలో బాబా అక్కడి నుండి వెళ్తూ చూచి సంగతి విచారించారు. అతడి సంసార పరిస్థితి హృదయాన్ని కదిల్చింది. ఆశ్రమానికి తీసుకు వచ్చారు. రాగిరేకుమీద ఏదో రాసిచ్చి దగ్గరుంచుకోమని చెప్పారు. అంతే! కూటికిలేని నిరుపేద ఏడాది తిరిగేసరికి కోటికి పడగలెత్తాడు! 'నిధి వాసన పసిగట్టేందుకు ఎంతకావాలి సంసారులకు?' రోగబాధతో ఒకడూ, లేమిబాధతో ఒకడూ, మరేదో బాధతో ఒకడూ–పదుల నుండి వందలకూ, వందలనుండి వేలకూ మారారు జనం, బాబా ఆశ్రమం ముందు

నుండీ ఇరవయ్యేళ్ళుగా ఎస్టేట్ వ్యవహారాలు నమ్మకంగా నిర్వహిస్తూన్న గుమాస్తా శేషప్ప, నిన్న వెళ్ళాడు, రేవతిని తీసుకురావడానికని.

సాయంకాలం మాయా, శ్యామసుందరీ వరండాలో నిల్చొనిఉన్నారు, వారి రాకకోసం. శ్యామసుందరికి, సౌమిత్రికి కాబోయే భార్య-మూగపిల్ల ఎలా ఉంటుందో చూడాలనే కుతూహల మధికంగా ఉన్నది. "ఈ అయోమయపు మనిషికి మూగపిల్ల భార్య! వారి కాపురం బ్రతికుంటే చూడకపోను," అని నవ్వుకొంది.

పోర్టికోలో ఆగింది కారు. ముందు తలుపు తెరుచుకొని సౌమిత్రీ, శేషప్పా దిగారు. వెనుకనుండి రెండుజడలమ్మాయి దిగింది. నిలబడివున్న సౌమిత్రి మెడమీది నుండి చెయ్యి వేసి వయ్యారం ఒలికిస్తూ నడక సాగించింది. భుజంమీద 'నిలువను మ్రో' అని మొత్తుకొంటూన్న పైటని నిర్లక్ష్యంచేస్తూ. సన్నగా, పొడుగ్గా ఎర్రగా ఉంది. పరికిణీమీద ఓణీ వేసింది. రింగులు చుట్టుకొన్న రెండు పొట్టిజడలు; కాటుక దిద్దకున్నా అందంగా కనిపించే పెద్ద కళ్ళు; ఒంటిరంగుతో కలిసిపోయిన చిన్నగా పెట్టిన ఎర్రని బొట్టు; ఆ కళ్ళు రెండూ సీతాకోక చిలుకలు; కళ్ళు చిత్రంగా కదులుతూంటాయి.

"ఓసి, నీసిగ్గు కాలిపోనూ! ఇంకా చిన్న పాపవేమే! బావను వాటేసుకొని నడుస్తున్నావు? రేప్పొద్దున వాడు నీ మొగు డయ్యాక చెబుతాడులే నీపని!" చిరుకోపాన కసిరింది మాయ.

రేవతి కిలకిలా నవ్వి బావను వదిలి మాయను కౌగలించి ఊపేసింది, "ఆ-ఆ-ఆఁ" అంటూ. 'ఆ' తరువాత 'త' రాకపోయినా కసి అంతా 'ఆ'కే చేర్చి పెద్దగా అరిచింది.

అపరిచితమైన ఆ పిల్ల మూగధ్వనికి పట్టరాని నవ్వు వచ్చేసింది శ్యామసుందరికి. మూతికి కొంగు పెట్టుకొని నవ్వసాగింది.

రేవతి తన పెద్దకళ్ళను యింకా పెద్దవిజేసి శ్యామసుందరిని పైకీ క్రిందికీ, క్రిందికీ పైకీ చూసింది తమాషాగా.

"ఏం, తల్లీ! బొమ్మ గీస్తావా ఏమిటి, నన్ను? అలా చూస్తున్నావు?" గుక్క తిప్పుకొని అడిగింది శ్యామసుందరి.

"ఊరుకో అమ్మా! తన నెవరైనా వెక్కిరిస్తున్నా రని తెలిస్తే మింగేసేంత కోపం వస్తుంది దీనికి;" చాటుగా మందలించింది మాయ.

అప్పటికే ఎర్రబడ్డ రేవతి కళ్ళు చూచి అక్కడినుండి వెళ్ళిపోయింది శ్యామసుందరి. లేని పని కల్పించుకొని అందులో జొరపడింది. మాయ వచ్చి, "దానికి నోరు లేదని ఒకటేకాని, పుట్టెడు గుణా లున్నాయమ్మా. కోపంరానీ, వాత్సల్యం కలుగనీ పైకే కనబర్చేస్తుంది-దాపరికం లేకుండా. మూగపిల్ల ఏం చేస్తుందని అలక్ష్యం చేయవద్దు. కోపం వచ్చిందంటే హరిబ్రహ్మదులు దిగివచ్చినా పోగొట్టలేరు. అందుకని, కాస్త జాగ్రత్తగా మసలుకో," అన్నది.

"తెలుసుకొన్నాను ఆ పిల్ల తత్వం!" మెల్లగా జవాబిచ్చింది శ్యామసుందరి. పనిచేస్తున్నది అన్నమాటేగాని చీకాకు పడిపోతున్నది మనసు. 'ఏమిటీ, ఆ పిల్లను చూడగానే పరిహాసానికి దిగింది తాను! సవతి మాత్సర్యంలాంటి దేమీ కలుగ లేదుకదా?' సిగ్గుతో పణికిపోయింది.

## 6

కొన్నాళ్ళనుండి అనుకొంటున్నది మాయ, బాబా ఆశ్రమానికి వెళ్ళి రావాలని. నగరానికి వెలుపల హనుమద్దేవాలయం, దానికి సమీపంగా బాబా ఆశ్రమం ఉన్నాయి. సన్యాసి ఎక్కడివా డయిందీ, ఏమీ తెలియనట్లే, బాబా గురించి ఏమీ తెలియదు. అయితే, పూర్వాశ్రమంలో ఆయన మామూలు మనిషి కాదనడానికి ఆయన ఆంగ్లంలో మంచి పాండిత్యం కలిగిఉండడం, ఇతర విషయాల్లోకూడా విజ్ఞత వ్యక్తపరచడం చూస్తే అనిపిస్తుంది.

ఆయనదగ్గర మంత్రతంత్రా లున్నాయని పుకారు ఉన్నది, కాని నిదర్శనగా ఎవరూ చెప్పరు. బాబాకూడా అతి సాధారణ వ్యక్తిగా కనబడతారు. సిరి కలగాలనీ, రోగాలు తొలగాలనీ ఆశించివస్తే, జ్ఞానబోధచేసి పంపుతారుగాని, ఏ మహత్వమూ ప్రకటించుకోరు. 'నివురు కప్పిన నిప్పు'అని, 'నిగూఢ వ్యక్తి' అని ఎవరైనా అతడి సహచర్యంలో నలిగినవారు అంటే, అందుకు కారణం, ఒకరిద్దరి విషయంలో ఆయన అటువంటి మహత్వం ప్రకటించడమే. మరణయాతన అనుభవిస్తూ మృత్యుగహ్వరంలో చిక్కుకొన్న ఒక నిర్భాగ్యుణ్ణి తీసుకువెళ్ళి మొండిగా ఆయన పాదాల దగ్గర పడవేశారు అతడి బంధువులు. కొన్ని నిముషాలు రోగి ముఖంవంక మౌనంగా చూస్తూండిపోయారు బాబా. కన్నులు చెమర్చే బాధ రోగిది. విభూతి చేతికి తీసుకొని, కన్నులు మూసి కొన్ని క్షణాలు ధ్యానం చేసి, రోగి నుదుట దిద్దారు. మరునాటికల్లా అతడు సంపూర్ణారోగ్యంతో తిరుగాడాడు! కూటికిలేని నిర్భాగ్యు డొకడు చెట్టుకు ఉరిబోసుకోబోతున్న తరుణంలో బాబా అక్కడి నుండి వెళ్తూ చూచి సంగతి విచారించారు. అతడి సంసార పరిస్థితి హృదయాన్ని కదిల్చింది. ఆశ్రమానికి తీసుకు వచ్చారు. రాగిరేకుమీద ఏదో రాసిచ్చి దగ్గరుంచుకోమని చెప్పారు. అంతే! కూటికిలేని నిరుపేద ఏడాది తిరిగేసరికి కోటికి పడగలెత్తాడు! 'నిధి వాసన పసిగట్టేందుకు ఎంతకావాలి సంసారులకు?' రోగబాధతో ఒకడూ, లేమిబాధతో ఒకడూ, మరేదో బాధతో ఒకడూ-పదుల నుండి వందలకూ, వందలనుండి వేలకూ మారారు జనం, బాబా ఆశ్రమం ముందు


జాలిగా నవ్వుకొన్నారు బాబా. "చీమలు పట్టినబెల్లం ఎన్నాళ్ళు నిలుస్తుంది అయ్యల్లారా? నేను సంపాదించిన దేదో మీ తాపత్రయంలోపడి కర్చుపెట్టుకొని బికారినైపోతే, పరమపదసోపానం అధిరోహించే అర్హత కోల్పోతానే? లేనిది ఆశించి ఎందుకు వచ్చారు? వెళ్ళండి." సవినయంగా మనవిచేసుకొన్నాడు. కొందరు నిరాశ చేసుకొని వెనుదిరిగారు. మొండికేశారు కొందరు. ఏవో నియమాలు, నిష్ఠలు చెప్పి వారి బారినుండి తప్పించుకొన్నారు బాబా. గుడ్డివాడి ప్రేటులా కొందరికి గురికుదిరింది, కొందరికి తప్పిపోయింది. బాబా జ్ఞానబోధలో నిల్చిపోయారు. భక్తుల సంఘం ఒకటి ఏర్పడింది అక్కడ, కాంతికిరణం చుట్టూ వెలుగులా. అనునిత్యం భజనా, అనంతరం బాబా జ్ఞానబోధా ఉంటాయి. విద్యార్థికులూ, ధనవంతులూ ఎందరో బాబా ఆశ్రమానికి వెళ్ళివస్తూంటారు.

కొన్నేళ్ళక్రితం రేవతిగురించి వెళ్ళింది మాయ, బాబా దగ్గరికి. ఆ పిల్ల మూగతనం పోగొట్టమని ప్రార్థించింది.

చిదానందంగా నవ్వారు బాబా. "భగవంతుని ఆటలో ఈ మూగబొమ్మ సృష్టి ఎందుకుచేశాడో తెలియదు. తెలుసుకోగల సత్తా మనకు లేదు. ఏ లీల ప్రదర్శించదలిచి ఈ మూగపిల్ల పాత్ర సృజించాడో? ఈ పాత్ర మార్పు చేయడానికీ, ఆయన లీల ప్రతిఘటించడానికీ నే నెవరినీ-ఎంతటివాడినీ?"

రేవతి ఇక సుభాషిణి కాగలదన్న ఆశను నిరాశ చేసుకొంది మాయ. ఆనాటి బాబా ఉపన్యాసంలోని విషయాలు హృదయానికిహత్తుకుపోగా, అప్పటినుండీ తరుచుగా వెళ్ళి వస్తూంది మాయ, బాబా ఆశ్రమానికి. బాబానుండి మంత్రోపదేశం పొందకపోయినా, గురుతుల్యంగా భావిస్తుంది ఆయనను, మాయ.

నాడు వైకుంఠ ఏకాదశి. మాయ




ఇంటిలో అందరూ ఏకాదశి ఉపవాసం ఉన్నారు. సాయంకాలం బాబా ఆశ్రమానికి వెళ్ళింది మాయ, శ్యామసుందరినీ, రేవతినీ తీసుకొని.

మంచులో తడిసిన వెన్నెలలో ఆశ్రమ ప్రాంగణంలో పూలవనం మనోజ్ఞంగా అగుపడుతూంది. రెల్లుగడ్డితో వేసిన పాకలే - భజనమందిరం - దాని అంచునే బాబా కుటీరం - మరి రెండుమూడు కుటీరాలుకూడా ఉన్నాయి, బాబాను ఆశ్రయించి అక్కడే ఉండే శిష్యులవి.

మాయావాళ్ళు భజన మందిరంలో అడుగు పెట్టేసరికి భజన అయిపోయి, బాబా ఉపన్యాసంలో చివరిమాటలు వినిపించాయి.

"దుఃఖితులనూ, బాధితులనూ చూస్తే బాబా హృదయం కరుగదు; తన హృదయం దయార్ద్రం కానిది భగవత్కృపా వీక్షణానికి ఏ విధంగా పాత్రుడౌతాడు - అన్న విమర్శా, ఆక్షేపణా నా మీ దున్నాయి. తార్కిక, తాత్విక దృష్టితో చూస్తే ఏది కష్టం? ఏది దుఃఖం? కడుపులో బాధ ఈ గంటలో ఉన్నది మరుగంటలో తగ్గవచ్చు. ఈ పూటకు తిండి లేకపోతే మరోపూటకు మృష్టాన్న భోజనం లభ్యం కావచ్చు. ఈ మిథ్యా జగత్తులో సుఖమూ, కష్టమూ అన్నీ మిథ్యే. నిజమైనది ఆత్మ. దాని బాగోగుల గురించీ, ఉన్నతి గురించీ విచారించవలసిందే. ఒకడి ఆత్మ స్వార్థ సంకుచితాలకూ, మాయాప్రలోభాలకూ లోబడి పతనోన్ముఖమైనప్పుడు నేను నిజంగా జాలిపడతాను. వాడి విషయంలో నా ఆత్మశక్తి నేమైనా ఖర్చుపెట్టవలసిన అవసరం వచ్చినా నేను వెనుకాడను.

"మానవ జీవితంలో ప్రతిక్షణం అమూల్యం. క్రిందటి క్షణం తిరిగి రాదు. ప్రాపంచిక తాపత్రయాలలో పడి జన్మ వ్యర్థం చేసుకోరాదు. తాత్విక దృష్టి అలవరచుకొని ఏది సత్యం, ఏది నిత్యం తెలుసుకొని ఆ బాటలో జీవితాని కొక లక్ష్యం ఏర్పరుచుకోవాలి. లక్ష్యహీనమైన జన్మ చెట్టువిడిచిన ఎండుటాకువలె ఏ గాలికి ఎటు ఎగిరిపోయేదీ, ఏ కాలి క్రిందపడి నలిగి నలిగి ముక్కలు ముక్కలై నామరూపాలు లేకుండా అంతరించిపోయేదీ తెలియదు. జీవితానికి ఉదాత్తమైన, సత్యమైన బాట వేసుకొని ఆ లక్ష్యసాధనలో ప్రతిక్షణానికి అమరత్వాన్ని యివ్వండి. జన్మ చెట్టువిడిచిన పండుటాకువలె కాక భగవదర్పితం కాగల మధురఫలంగా, మనసు భగవదర్పి

తము కాగల సుగంధ సుమంగా మార్చు కొనండి. ఆ బాటలో నడవదలచినవా రందరికీ బాబా ఆశీస్సులు ఉంటాయి.”

బాబా మాటలూ, ఆయన ముఖంలోని తేజస్సూ ముగ్ధురాలిని చేశాయి శ్యామసుందరిని. కఠినమైన నియమ నిష్ఠలవల్ల ఏర్పడిన గాంభీర్యం, కన్నుల్లో శాంత రసం చూడగానే చేతులెత్తి మ్రొక్కా లనిపిస్తుంది.

బాబాను అనుసరించి వెళ్ళింది మాయ, ఆయన కుటీరంలోకి. ఏ భక్తులు వచ్చినా వట్టిచేతులతో రారు. పుష్పమో, ఫలమో తీసుకొనే వస్తారు. బాబా కృష్ణాజినంమీద విశ్రమించారు. మాయ ఆయనకు చేరువలో కూర్చొని బత్తాయిపళ్ళు తొనలు ఒలిచి ఇస్తూంది. ఆహారం తీసుకొనే వేళ కావడంవల్లా, భక్తుల నిష్కల్మషమైన సేవలు నిరభ్యంతరంగా స్వీకరించే అల వాటు ఉన్నవాడు అవడంవల్లా మాయ అందించిన ఫలాలు ఆప్యాయంగా అందు కొంటున్నారు బాబా.

“ఈ కొత్త అమ్మాయి ఎవరు, మాయా?” తనవంకే ఆసక్తిగా, నిర్ని మేషంగా చూస్తూన్న శ్యామసుందరిని చూస్తూ అన్నా రాయన.

శ్యామసుందరి కథ సంక్షిప్తంగా వివ రించి మాయ అన్నది: “ఏదో యంత్రమో మంత్రమో వేసి ఆ పిల్ల మొగు డొచ్చేట్లు చేయండి, బాబాజీ!”

నవ్వారు బాబా. “సంయోగ వియో గాల చక్రం కర్మబద్ధమై భ్రమిస్తున్నది కదమ్మా? భగవంతుడే కర్మఫలాల్ని మార్పు చేయలేనని చెప్పాడు. మరి, నే నెంతటివాడిని?”

“అన్నిటికీ యిలాగే అంటారు, బాబాజీ! తలుచుకోవాలిగాని మీ చేతిలో లేని దేది?” హఠం పట్టిన అమ్మాయిలా అలుకతో అన్నది మాయ. “నిండా ఇరవై అయి దేళ్ళు లేవు; అప్పుడే ఎంత కష్టం మోసిందని?”

తేలికగా నవ్వేసి అన్నారు బాబా, “మంచిదే. ఆత్మోన్నతికి మంచి జీవితమే ప్రసాదించాడు భగవంతుడు. వేదనలో శోధన ఉద్భవిస్తుంది. మనోవాంఛలకూ, జీవితానికీ సంఘర్షణ జరిగినప్పుడు ఆత్మ శక్తి జనిస్తుంది. ఆత్మోద్ధరణకు అంతకంటే ఏం కావాలి?”

బాబా శిష్యుడు సత్యానందుడు ప్రవే శించి “బాబాజీ, ప్రొఫెసర్ సౌమిత్రి బాబు వస్తున్నారు. ఆయనతో ఇద్దరు లెక్చరర్లు కూడా ఉన్నారు,” అని చెప్పాడు.

అంగీకార పూర్వకంగా తలూచారు బాబా.

సత్యానందుని కంఠస్వరం విని గుమ్మం వైపు చూచింది శ్యామసుందరి. కృశించిన దేహంతో, చిరుగడ్డంతో, నిర్వికారమైన చూపుల్తో దర్శనమిచ్చాడు ఒకయువకుడు. ఓ కంటిమీద పుట్టుమచ్చ! శ్యామసుందరి ఉలికిపాటుతో తిరిగితిరిగి చూచింది. ఆ పోలి కలు ఏ చిత్రంతో పోల్చి చూచుకోవాలి? ఎన్నాళ్ళ క్రిందటో చెదిరిపోయింది రూపు! అయినా భ్రాంతి కాకపోతే – ఏ రోడ్డు మీదనో 'పిచ్చివాడు – పిచ్చివాడు' అని రాళ్ళు రువ్వించుకోబడుతున్న భర్తను ఈతడిలో చూడబోవడ మేమిటి?

సౌమిత్రీ, అతడి స్నేహితులూ ప్రవే శించి, ప్రణామం ఆచరించి బాబాకు సమీ పంలో కూర్చొన్నారు.

“మాఘమాసంలో అబ్బాయి పెళ్ళి చేద్దామనుకొంటున్నాను, బాబాజీ. ఈ మూగపిల్లనే వాడికి చేసుకొంటున్నాను. జ్యోతిషశాస్త్రంలో మీకు మంచి పరిచయ మున్నదని నాకు తెలుసు. లగ్న పత్రిక మీరే పెట్టాలి!” అన్నది మాయ.

కాబోయే దంపతులవంక వాత్సల్య దృష్టి బరుస్తూ, “అమ్మ లేనిదే అన్నం తిన లేని అబ్బాయికీ, మూగపిల్లకూ ముడిపెట్టి ఎలా సంబాళించుకుని వస్తావో, మాయా?” అన్నారు బాబా.

సత్యానందుడు తిరిగివచ్చి “కలెక్టరు గారూ, వారి సతీమణీ వస్తున్నారు,” అని చెప్పాడు.

“రమ్మను.”

కలెక్టరుగారూ, ఆయన సతీమణీ బాబాకు ఫలాలు సమర్పించి, “రేపు ద్వాదశి పారాయణ మా గృహంలోనే చేయాలి మీరు, బాబాజీ!” అన్నారు, భక్తి ప్రపత్తులు ఉట్టిపడుతున్న కంఠాలతో.

“సరే.”

మాయ లేవబోతూ “పూర్ణిమనాడు రేవతి పుట్టినరోజు. మీరు వచ్చి దాన్ని ఆశీర్వదించి వెళ్ళాలి, బాబాజీ!” అన్నది ప్రార్థనాపూర్వకంగా.

నాగస్వరానికి బంధితుడైన నాగ సర్పంలా, భక్తుల ప్రేమవిశ్వాసాలకు బద్ధుడు బాబా. ఎవరినీ కాదని నొప్పించరు. చిరునవ్వుతో తలూచారు.

తల్లితోపాటు లేచిన సౌమిత్రీ, అతడి మిత్రులూ హృదయపూర్వకంగా ప్రణామ మాచరించి బయట పడ్డారు.

సత్యానందుడు స్తంభానికి చెయ్యించి ఎవరితోనో సంభాషిస్తున్నాడు ఆంగ్లంలో. మాయ సమీపించి, “పూర్ణిమనాడు బాబాజీ మనింటికి వస్తారు. నువ్వూ వారితో రావాలి, సత్యానంద్!” అన్నది.

మాయ ఆహ్వానానికి సమాధానంగా చిరునవ్వు నవ్వి ఊరుకొన్నాడు సత్యానంద్.

మాయ వెనుక కొన్ని అడుగులు నడిచాక తిరిగి చూసింది శ్యామసుందరి. నిరాసక్తంగా, నిర్లిప్తంగా యిటే చూస్తున్నాయి సత్యానందుడి కన్నులు!

## 7

పూర్ణిమనాడు రేవతి పుట్టినరోజు. తలంటిపోశారు రేవతికి.

కొత్తబట్టల పొట్లం ఒకటి శ్యామసుందరి చేతికి యిచ్చి, “దానికి చీర కట్టుకోరాదు; కాస్త కట్టివ్వు, శ్యామా,” అన్నది మాయ.

ఇంకా పరికిణీలు, ఓణీలే వేస్తుంది రేవతి. చీర కట్టుకోవడం సిగ్గు అటుంచి, అదేదో మోటుదనంగా, అసహ్యంగా భావిస్తుంది రేవతి.

శ్యామసుందరి పొట్లం విప్పింది. జరీ



అంచున్న హరితవర్ణం పట్టుచీర. చాలా బాగుంది. మడతలువిప్పి కట్టబోయింది. రేవతి ముఖమంతా చిట్లించి, తన అయిష్టాన్ని ప్రకటించింది.

మాయ గుడ్లురిమి, "సిగ్గుచేటు! ఇంకాపరికిణీలే కుట్టించుకొంటావేం? ఇప్పటినుండి చీర కట్టుకోకపోతే వదిలేదిలేదు!" అన్నది.

విధిలేక స్తంభంలా నిల్చుంది రేవతి. శ్యామసుందరి చీర కట్టేయగానే క్రింద పడతానేమో నన్నట్లు చీర కుచ్చిళ్ళు పైకెత్తి పట్టుకొని కోతిగంతులూ, కుప్పి గంతులూ వేస్తూ సౌమిత్రి గదిలోకి పరిగెత్తింది. అతడి ఎదుట నిలబడి, పొత్తికడుపుమీద ఎత్తుగా చేతులు పెట్టి, 'గర్భిణీ పొట్ట' అన్నట్లు చూపి, విరగబడి నవ్వింది, కుచ్చిళ్ళు ఎత్తుగా కనిపిస్తూండడంవల్ల.

శ్యామసుందరి గదిలో ప్రవేశించి, "మంచి పెళ్ళాం దొరికింది మీకు. 'ఏమండీ! ఫలానా జరీఅంచు పట్టుచీర కొనిపెట్టరూ?' అని అలిగిపోయే అర్ధాంగి కాదు.

మూడు గజాల పువ్వుల పరికిణీతో ముద్దు చెల్లి పోతుంది," అన్నది నవ్వుతూ.

రేవతికి చీర కుదిరినట్టు లేదు. అటూ, ఇటూ పీకి పెట్టుకొంటూంది.

"ఇలా పీకి పెట్టుకొనేవారు కట్టుకొంటే చీర అందం చెడిపోతుంది. దాని అందమూ, అలంకారమూ తెలిసినవారు కట్టుకొంటేనే చీర అందమూ, కట్టుకున్నవారి అందమూ ద్విగుణీకృతమయ్యేది!" అన్నాడు సౌమిత్రి అర్థవంతంగా.

'అబ్బో! పిల్లాడికి మాటలు రావనుకొన్నానే!" అనుకొంది శ్యామసుందరి.

చీరతో నానాహైరానా పడిపోతున్నది రేవతి. శ్యామసుందరి తిరిగి సవరిస్తూ, "వాళ్ళకు ఎలాగో ఉండనీయ్! నీ అందమేమీ కొరుక్కుతినదుగాని," అంది.

కోపంగా చూసింది రేవతి.

శ్యామసుందరి చటుక్కున ఆ పిల్ల బుగ్గమీద ముద్దుపెట్టుకొని, నవ్వుతూ, "చెల్లీ! నా బొమ్మ గీసిపెట్టవూ!" అంది.

ఎవరైనా తమ బొమ్మ వేయమని అడిగితే ఎక్కడలేని ఉత్సాహం వచ్చి వేస్తూంది రేవతికి. కోపమంతా పోయి శ్యామసుందరిని తనకుకావలసిన భంగిమలో నిలుచోబెట్టింది. ఒక చెయ్యి నడుంమీద ఆనించి, నడుం కొద్దిగా ఒంపించి, కుడి చెయ్యి చుబుకంక్రింద చేర్పించి, 'కళ్ళు వాలుగా త్రిప్పించి-ఇంచుమించు నాట్యం చేయించినంతపని చేయించింది. అదీ - సౌమిత్రి ఎదుట కావడంవల్ల సిగ్గు ముంచుకొచ్చి తుర్రుమంది శ్యామసుందరి-"పిచ్చి పిల్లా! నీబొమ్మ నాకేం అక్కర్లేదుఫో," అంటూ.

స్నానం చేసి తడిగుడ్డతో మడికి నీళ్లు ఎత్తుకొస్తూన్నది శ్యామసుందరి. అప్పటి దృశ్యం యింకా తలుచుకొని పరధ్యానంగా తలొంచుకొని నడిచివస్తూ వెనక్కి విరుచుకు పడబోయింది.

తనూ పరధ్యానంగా స్నానానికి నడిచివస్తూ చప్పున తాకిన సౌమిత్రి పడబోయిన శ్యామసుందరి రెక్కను చివాలున అందుకొని చంకనుండి జారి, పడనున్న బిందెను కుడిచేత్తో పట్టుకొన్నాడు. అయినా నీళ్ళు ఒలికిపోయాయి.

స్నానానికి వెడుతూ వేసుకొన్న డ్రాయర్, భుజంమీద తుండూ తప్ప వేరే ఆచ్ఛాదనలేని సౌమిత్రి బలిష్ఠమైన సుందర విగ్రహం విచలితురాలినీ, వివశురాలినీ చేసింది శ్యామసుందరిని. రెట్టను ఇంకా బిగిస్తున్న అతడి హస్తబంధం, కళ్ళల్లో ప్రణయోన్మాదం, పెదవి కంపనంలో రాగభావం, ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో యవ్వనోద్వేగం క్షణకాలం మతి పోగొట్టాయి శ్యామసుందరికి. చాలాసేపటి వరకు అతడినుండి విడిపించుకొనే శక్తిని కోల్పోయింది.

డాబామీద జుట్టు ఆరబెట్టుకొంటున్న రేవతి, ఆ తన్మయ దృశ్యం చూచి ఒళ్ళంతా తేళ్ళూ, జర్రులూ పాకినట్లు కాగా వెర్రికేక పెట్టింది.

అప్పుడు తేరుకొని తలెత్తి చూశారిద్దరూ. గిరుక్కున వెనుదిరిగి పరిగెత్తుతున్న రేవతి కనిపించింది.

అతడే ఆమెను వదిలి కదిలాడో, ఆమే విడిపించుకు పారిపోయిందో గాని, పంపు క్రింద నానుతున్న శ్యామసుందరి క్షణకాలంక్రిందటి పారవశ్యం లజ్జా పశ్చాత్తాపాలలోకి మారిపోయి దహింపబడుతూన్నది. దైవమందిరంలోకి ఎలా ప్రవేశించిందీ తెలియదు. ఆరాధ్యదైవం ముందు వాలిపోయింది. "భగవాన్, రక్షించు, నా ఆత్మను. ఆ సౌందర్యనిధిలో నీ మూర్తిని చూచి ప్రేమిస్తున్నాను. ఏ యవ్వన ప్రలోభానికీ లోబడజేసి నా ఆరాధన మలినపరుచకు.. ఏ తప్పుడు త్రోవలోకీ త్రిప్పి నా జీవితం కళంకితం చేయకు" అని మొరపెట్టుకొంది.

పూజ ముగించుకొంటూ అన్నిపనుల్లో నేనే నంటూ ప్రత్యక్షమయ్యే శ్యామసుందరి అంతులేకపోయేసరికి విస్మయంతో పూజాగదిలోకి వచ్చి చూచింది మాయ. తడిబట్టల్లో అచేతనంగా పడి వుంది శ్యామసుందరి. "అదేమమ్మా, శ్యామసుందరీ? తడిబట్టల్లో అలా పడి వున్నావేమమ్మా? ఒంటిమీదికి ఏమన్నా ఆవేశించలేదుకదా?" తనింకా మడితోనే ఉండడంవల్ల శ్యామసుందరిని తాకి పిలిచింది, ఖంగారుగా.

లేచి కళ్ళు తుడుచుకొని, ఆరాధన పూర్తిచేసి బయటికి వచ్చింది శ్యామసుందరి. ఆవేళంతా సౌమిత్రి ఎదుట పడడానికి బిడియపడింది. అతడూ తనను తప్పించుకు తిరుగుతున్నట్లే గమనించిందామె.

శ్యామసుందరి పరధ్యానంగా ఉండడం చూచి "అదోలా వున్నావు, శ్యామసుందరీ? ఒంట్లో నలతగా లేదుకదా? లేక, వెనుకటి గాథలన్నీ త్రవ్వుకొంటున్నదా మనసు?" అన్నది జాలిగా, మాయ.

"అదేం లేదు. ఏమీలేదు." తొట్రుపడింది, న్యాయపతిముందు నేరం దాచుకోడానికి తడబడిన దోషివలె. ఆమె పూజాగదినుండి బయటికి రావడానికి ముందే, అలిగిపడుకొన్న రేవతిని భోజనానికి లేవదీసేసరికి తాతలు దిగొచ్చారు మాయకు. మాయ వెళ్ళబోతూ, "ఆ మూగదెయ్యానికి ఈవేళ ఏమైందో! రుసరుస లాడిపోతున్నది. మనసులో ఏమున్నదో స్పష్టంగా తెలియడానికి నోరుండి ఏడ్చుంటే బ్రతికిపోయేదాన్ని. ఎలా వేగుతూ పోవాలో దానితో?" విసుక్కొంటూ అన్నది మాయ. "సౌమిత్రి గదికి వెళ్ళి బాబాజీని తీసుకురావడానికి వెళ్ళమని చెప్పు. నేను రేవతిని లేపి కాస్త అలంకారం చేసుకోమని చెబుతాను. అహూతు లందరూ ఇక వచ్చేవేళ అవుతున్నది."

సౌమిత్రి గది యివతలే నిలబడిపోయి, గదిలోకి చూడకుండా, "బాబాజీని తీసుకు

రావడానికి వెళ్ళమంది అమ్మ," అని, మెల్లని స్వరాన చెప్పింది శ్యామసుందరి.

"ఆఁ" అన్న సమాధానం వచ్చింది లోనుండి.

బాబా ఆశ్రమం వెళ్ళివచ్చిన సౌమిత్రి ఒక్కడే దిగాడు కారునుండి.

"బాబాజీ రాలేదూ?"

మాయ ప్రశ్నకు "రాలేదు" అన్న సమాధాన మిచ్చి తన గదిలోకి గబగబా వెళ్ళిపోయాడు సౌమిత్రి. చిరాకు పరాకుగా ఉన్న కొడుకును చూచి, మాయ లోలోన ఆశ్చర్యపోతూ అతడి వెనుకే పట్టుకుపోయి "ఎందుకు రాలేదు? ఏం చెప్పకుండా గదిలో దూరిపోతే నాకేం తెలిసి ఛస్తుందీ?" అన్నది విసుక్కొంటూ, ఈ మతిలేని కొడుకుతో, నోరులేని కోడలితో వేగలేను మొర్రో అనుకొంటూ.

"సత్యానంద్ రెండు రోజులనుండి ఒంటిమీద తెలివి లేకుండా జ్వరంతో పడివున్నాడట. అతడిని విడిచి రాలేనని చెప్పారు బాబాజీ. అమ్మను మనసు నొచ్చుకోవద్దని చెప్పారు."

ఇంకేదో దాస్తున్నట్లు అనిపించింది మాయకు; సూటిగా ముఖం చూడకుండా ఎక్కడో పిచ్చిగా చూస్తూ చెబుతూన్న కొడుకు వాలకం చూస్తుంటే.

"మహేశ్ లేడూ, ఆ కాస్సేపు చూడడానికి?"

"ఉన్నాడేమో!"

మాయ మరింక మాట్లాడించకుండా, 'రేపు నే వెళ్ళి ఏ సంగతీ కనుక్కోనా' అనుకొంది, రేవతికి ఆశీస్సులూ, శుభాకాంక్షలూ అందించి అందరూ వెళ్ళిపోయారు ఆహూతులు.

రేవతికి పుట్టినరోజు బహుమతిగా సౌమిత్రి యిచ్చిన పావురాలజంట పంజరంలో కువకువలాడుతున్నది. పప్పు పెట్టి పలుకరించే రేవతి అలుకపానుపు నలంకరించింది!

"రేవా! రేవా!" అంటూ రేవతి గదిలోకి వెళ్ళాడు సౌమిత్రి. "నీకు పావురాలంటే ఎక్కువ యిష్టమని పావురాలు తెప్పించి యిచ్చాను. వాటికి పప్పూ, గిప్పూ ఏమైనా పెట్టేది ఉందా లేదా?"

ఇటు తిరిగి పడుకొన్నది కాస్తా గబుక్కున అటు పొర్లి పడుకొంది, బావను చూడగానే.

"ఎందుకంత కోపం, రేవా?" జాలిగా అడిగాడు, ఆమె ముఖం తనకేసి తిప్పుకోబోతూ సౌమిత్రి.

అతడి స్పర్శతో దెబ్బతిన్న పాములా, ఆమెలోని కోపం పడగవిప్పింది. అతడిని మోటుగా విదిలించికొట్టి, ఎర్రబడ్డ కళ్ళతో క్రోధాసహ్యాలు కురిపిస్తూ అస్పష్టమైన మూగధ్వనితో పెద్దగా అరవసాగింది రేవతి.

నిర్ఘాంతపడిపోయి కూర్చున్నాడు సౌమిత్రి. అతడికి రేవతిమీద ప్రేమ లేదని కాదు; ఉంది. అయితే, అది - శరీరాల్ని ఉద్రిక్తపరచి, మనసుల్ని ఉన్మత్తపరిచేది కాదు; రేవతిని ఎత్తుకొని ఆడించిన ప్రేమ అది! వివాహబంధంతో ఆ అనురాగం అంకురిస్తుందని మాయ అభిప్రాయపడి వుండవచ్చు.

రేవతి అల్లరి చెవినపడి వచ్చింది మాయ. "ఏమిటే ఆ కేకలు?"

రౌద్రాకారంతో సౌమిత్రిని చూపించింది రేవతి.

"ఏమన్నావురా, దాన్ని?"

"........." ఖిన్నవదనంతో తలొంచుకొని కూర్చున్నాడతడు.

"ఇంక వేగలేను నీతో. ఏ మనుషులూ తిరుగని ద్వీపానికో పంపేస్తాను...చప్పుడు చేయకుండా పడుకో." రేవతికంటే బిగ్గరగా అరుస్తూ ఆ పిల్లనోరు మూసి, బలవంతంగా పక్కమీద పడుకోబెట్టింది మాయ. "ఒళ్ళు వెచ్చబడినట్లుంది" అన్నది శాలువా కప్పుతూ.

సౌమిత్రి లేచి వెళ్ళిపోయాడు.

చల్లని చలిగా ఉంది రాత్రి. సర్వప్రాణులూ వెచ్చని సదుపాయం చూచుకొని సుఖనిద్రలో ఉన్నాయి. ఆ సమయంలో సౌమిత్రికి మాత్రం నిద్రపట్టలేదు. మనస్సంఘర్షణలో నలిగిపోతున్నాడు. "ఇది నేనొక్కడిని పరిష్కరించుకోవలసిందికాదు. ఏకాంతంగా శ్యామసుందరితో మాట్లాడి ఏసంగతీ తేల్చివేయాలి" అనుకొన్నాడు, పదేపదే అంతులేని ఆలోచనల్తో సతమతమైపోతూ.

ఎంత దొర్లినా నిద్ర రాకపోవడంతో గదిలోనుండి బయటికి వచ్చాడు సౌమిత్రి. పుచ్చపువ్వులా వెన్నెల కాస్తూఉంది. తరుపత్రాలు వెన్నెలవెలుగు పడి తళతళలాడుతున్నాయి. రేరాణి గుబాళింపుతో మత్తుగా ఉన్నది గాలి. సౌమిత్రి తోటలో తిరుగుతూ హఠాత్తుగా ఆగిపోయాడు. శిరీషవృక్ష సమీపంలో కొంగుపరచుకొని పడుకున్న శ్యామసుందరి అడుగుల చప్పుడు విని ఉలికిపాటుతో లేచి కూర్చుంది. పులిపంజా రుచిచూచిన లేడిపిల్ల తిరిగి పులి కంటబడడంతో బెదిరిపోయినట్లుగా సౌమిత్రి దర్శనంతో పైప్రాణం పైనే పోయినట్లయి - గబుక్కున లేచి వెళ్ళబోయింది.

"వెళ్ళకు, వెళ్ళకు. ఏమీ చెయ్యను. అమ్మమీద ఒట్టు! నీతో మాట్లాడాలి."

కొంచెం స్థిమితపడి అతడికి కొంచెం దూరంలో కూర్చుంది నిండా కొంగు కప్పుకొని. "నేనూ మగవాణ్ణని అనిపించుకొన్నారు, సౌమిత్రిబాబూ!" అన్నది రుద్ధస్వరంతో.

"అందుకు బాధ పడుతున్నావా, శ్యామా!" నవ్వడానికి ప్రయత్నిస్తూ కంఠం మృదువుగా మార్చి అన్నాడు.

'శ్యామా! ఎవరి కంఠంనుండి అంత తియ్యగా పిలుపించుకోవాలని తపించాను? ఎవరు పిలుస్తున్నారిప్పుడు? ఆ అధికారం యితడి కెక్కడిది?'

"పూ సౌందర్యం ప్రకృతిసొత్తు; పూ పరిమళం పవనుని సొత్తు; పూ మధువు

తుమ్మెద సొత్తు; సర్వజ్ఞుడైన మానవుడు కూడా వాటి అధికారాలము కాదని వాటిని స్వంతం చేసుకొంటాడు. ఇది ఎంత గర్హనీయం?"

అతడు నవ్వి, "నువ్విలా నిగూఢంగా మాట్లాడితే నాకు తెలియదు. స్త్రీ హృదయాన్ని చదువడం ఇప్పుడిప్పుడే నేర్చుకొంటున్నాను. కొంచెం విడమరిచి చెప్పు?" అన్నాడు.

"ఏమీ తెలియని పసివారు. అందుకే అడ్డమైన ఆడదాన్ని ప్రేమించారు."

"అడ్డమైన ఆడదని అనుకోవడం లేదు నేను. ఏ స్త్రీలో తన గోపికను చూచుకొనేది తెలియదు పురుషుడికి. నేను తప్పు చేస్తున్నానని అనుకోవడం లేదు."

"ప్రేమకూ, వాంఛకూ భేదం తెలియని యవ్వనంలో ఉన్నారు. నే నేం చెప్పగలను, మీకు? గోపికగా కనబడుతున్నానో, ప్రేయసిగా కనబడుతున్నానో తెలియడం లేదు. దీని పర్యవసానం ఏమని ఆలోచించారు?"

"ప్రేమించినవా రందరూ ఏమని ఆలోచిస్తారో నేనూ..." ఆ స్థిరగాంభీర్య మూర్తిముందు గాబరా పడిపోతూ ఏం మాట్లాడేదీ తెలియడంలే దతనికి.

"రేవతిని ఏం చేయ దలిచారు?" కొంచెం కటువుగానే అడిగింది.

"ఆ విషయం అమ్మకే వదిలేయా లనుకున్నాను."

ఉదయం జరిగిన సంఘటన తరువాత తను రేవతి ఎదుట పడకపోయినా, మాయ మాటలవల్ల విషయం గ్రహించింది శ్యామసుందరి. తనదిగా భావిస్తున్న సొత్తు మరొకరు లాక్కొనడం ఏ హృదయం సహించగలదు? "అమ్మ ఏం చేస్తుంది? మరొక వరుణ్ణి వెతికి తేగలదు గాని, ఆ పిల్ల దెబ్బతిన్న హృదయాన్ని సరిచేయలేదుగా?"

"............"

"సౌమిత్రిబాబూ! మీకు ఎవరినైనా ప్రేమించే అధికార మున్నదే గాని, మిమ్మల్ని ప్రేమించేవారిని నొప్పించే అధికారం లేదు. నా సంగతి–నేను గోపీనాథుని పాణిగ్రహీతను. ఆయన ఉన్నా, లేకపోయినా ఆయన హక్కును కాదనడానికి మీకూ, నాకూ అధికారం లేదు. ఏ కారణంవల్లా ఆ వివాహబంధం మిథ్య కాదు."

అనుకోని విధంగా గోపీనాథుని ప్రసక్తి రావడంతో పరస్త్రీ ప్రలోభంలో పడి కొట్టుకొంటున్న సౌమిత్రి హృదయం ఆందోళితమైపోయింది. ముఖం పాలిపోయింది.

"నన్ను గోపికగా ప్రేమించినట్టయితే, మీ హదృయాన్ని పరిశుద్ధపరుచుకొనండి. ఆకాంక్షను తుడిచిపెట్టి ఆరాధన నిలుపుకొనండి. అప్పుడే నేను నిర్భయంగా మీ సాన్నిధ్యంలో ఉండిపోగలను. ఏయవ్వన ప్రలోభానికి లోబడీ ధర్మచ్యుతురాలిని కాను. మీకు భోగవస్తువుగా మారిపోవడానికి ఒప్పుకోను. రెండు జీవితాలను ఒకటిగా చేసే వైవాహిక బంధం ఈ జన్మలో అసంభవం."

లేచి వెళ్ళబోయింది శ్యామసుందరి.

సుందరమైన తామరపువ్వు కోయడానికి ముందు బురదను అంటించుకోడానికి కూడా సిద్ధపడినట్లు శ్యామసుందరి మీద వ్యామోహంతో అక్రమాన్నీ, అపఖ్యాతినీ కూడా భరించడానికి వెనుకాడ లేదు సౌమిత్రి. ఇచ్చినమాట నిలుపుకోలేని దౌర్బల్యానికి లొంగిపోయాడు. తనకోరికలకు తీవ్రఘాతం కలిగించి వెళ్ళబోతున్న శ్యామసుందరి చెయ్యిపట్టి లాగాడు. ఆ హఠాత్సంఘటనతో విసురుకొని పడింది అతడిమీద.

"నిర్దయగా నా హృదయాన్ని సుడిలోకి విసిరిపారేసి వెళ్ళిపోతున్నావు, శ్యామా! అనుభవాల ఒరపిడిలో నీ హృదయం మొద్దుబారింది. ఏ దుఃఖాన్నైనా సహించగలవు. దేనినైనా నిగ్రహించుకోగలవు. నా కా శక్తి లేదు. నా విషయంలో కొంచెం జాలిపడలేవూ?"

అతడి కళ్ళలో ఉదయం చూచిన విచిత్ర కాంతి చిందులు వేస్తున్నది. క్రోధంతో, అసహ్యంతో నిగ్రహించుకొనలేకపోయింది శ్యామసుందరి. పెడీల్ మని అతడి సుకుమార కపోలంపై దెబ్బకొట్టి ఒక్క ఊగిని అతడి బాహుబంధం నుండి విడిపించుకొని దూరంగా తొలగింది.

"ఛీ, హృదయ హీనుడా! ఇంత మూర్ఖుడి వనుకోలేదు. ఏం పని చేస్తున్నావు?" కర్కశంగా అరిచింది.

ఒక్క క్షణం కళ్ళు మూసి తెరిచాడు సౌమిత్రి. కళ్ళలో అశ్రువులు నిండి వున్నాయి. ఆవేశంతో ఎగసిపడుతున్న శ్యామసుందరి వక్షంపై, వెన్నెల తళతళలతో మెరిసిపోతున్న మాంగల్యాలు రెండూ సూర్యగోళాలవలె కన్పట్టి, అతడి మోహాంధకార హృదయాన్ని దగ్ధం చేశాయి. అశ్రుపూర్ణ నేత్రాలను పైకెత్తి "శ్యామా!" అన్నాడు, తప్తకంఠంతో.

క్షణకాలంక్రింద మదగజంవలె కనిపించిన సౌమిత్రి కుందేటిపిల్లగా మారిపోవడంతో, అతడిలోని దుష్టశక్తిని ఖండించడానికి శక్తిస్వరూపం దాల్చినట్లున్న శ్యామసుందరిలోని ఆవేశాసహ్యాతలు నీటిబుడగవలె పేలిపోయాయి. ఆ దైన్యమూర్తిని చూస్తూ, "సౌమిత్రిబాబూ!" అన్నది, చేతుల్లో ముఖం దాచుకొని వలవలా ఏడుస్తూ. "ఈ పాపంలో నా బాధ్యత కూడా వున్నది. ఏ దుష్టక్షణాన మీ జీవితంలో అడుగు పెట్టానో, మీ మనసు పెడత్రోవ పట్టించాను. మీకు లేనిపోని ఆవేదన కల్పించాను." ఆమె కంఠంలో ఆవేదన ఉంది. పరితాపం వుంది. సమయం మించాక ఆకులు పట్టుకొన్నా మన్న నిస్పృహ వుంది. "నాకు సెలవియ్యండి, సౌమిత్రిబాబూ! ఎలా వచ్చానో, అలా వెళ్ళిపోతాను. ఈ క్షణమే వెళ్ళి

పోతాను. మనం ఇంక ఒకచోట ఉండలేం; వుండకూడదు."

"ఎలా వచ్చావో అలా వెళ్ళిపోడానికి – ఇప్పుడు వెళ్ళడానికి వీల్లేదు. అమ్మ తీసుకు వచ్చింది నిన్ను. ఆమెతో చెప్పి ఆమె అనుజ్ఞ తీసుకొని వెళ్ళు."

"అమ్మ ముఖం ఏవిధంగా చూడను?"

"నువ్వు చేసిన తప్పేమున్నది, ముఖం చెల్లకపోవడానికి? ఇప్పుడు వెళ్ళిపోయావంటే నా మీద కోపంతో వెళ్ళిపోయావని, నా అవివేకానికి అది శిక్షగా భావించి కుమిలిపోతాను. దయచేసి వెళ్ళవద్దు." వెళ్ళబోయి, ఉన్మత్తుడులాగా చటుక్కున శ్యామసుందరి చెయ్యందుకొని, ముద్దు పెట్టుకొంటూ "కొట్టింది చెంపమీద కాదు, శ్యామా! నాకళ్ళు కప్పిన మోహపిశాచం మీద వజ్రాఘాతంలా పడిం దా దెబ్బ. ఈ మృదు హస్తానికి నే నెప్పుడూ కృతజ్ఞుణ్ణి అని వదిలిపెట్టి మతిలేనివాడి వలె పరిగెత్తాడు.


ఒక్క క్షణం నివ్వెరపోయిం దతడి ప్రవర్తనకు శ్యామసుందరి.

* * *

నిద్రలోనే కాళ్ళు పైకి తీసుకొనబోయి కాళ్ళమీద ఏదో బరువుండడంతో త్రుళ్ళిపడి లేచింది మాయ. ఆమె పాదాలమీద ముఖముంచి అశ్రుతర్పణం చేస్తున్నాడు సౌమిత్రి. నిద్రలోనుండి హఠాత్తుగా లేవడం, ఉదయంనుండి కొడుకు ప్రవర్తన విచిత్రంగా ఉండడం, ఎప్పుడూ అంతటి దైన్యావస్థలో అతడిని చూచి ఉండకపోవడం – మాయను ఒక పెట్టున భయవిభ్రాంతురాలిని చేశాయి. జడుసుకొన్న పసివాడి వీపుమీద చరిచి భయం దీరుస్తున్నట్లుగా కొడుకు వీపుమీద చరుస్తూ, "నాయనా, సౌమిత్రీ, ఏం జరిగిందిరా?" అన్నది, కంగారుతో వణికిపోతూ.

"......" నిశ్శబ్దంగా ఏడవసాగాడు సౌమిత్రి.

కొడుకును గుండెలమీదికి తీసుకొని,




శిరసు నిమురుతూ, "చెప్పరా, ఏమైంది?" అన్నది కంపితస్వరంతో తొందర చేస్తూ.

శ్యామసుందరిని భర్త్రు విరహోత్కంఠితగానే గాక, సౌమిత్రి ద్వారా మరొక విధమైన పరిచయంకూడా కలిగి, ఒక్క నిట్టూర్పువిడిచింది. "నిన్ను కాపాడుతాడు భగవంతుడు, శ్యామసుందరీ" అని హృదయపూర్వకమైన దీవన లిచ్చింది మాయ.

"సత్యానంద్ పరిస్థితి ఏమీ బాగాలేదు. నేను చూసివచ్చాను. మొదటే బలహీనుడు కావడం – ఏకాదశి ఉపవాసం తోడై అతడిని మరీ నీరసపరిచాయి. అక్కడుంటే డాక్టరు సదుపాయం అదీ యిబ్బంది కలుగుతుందని – హాస్పిటల్లోనో, మరేదైనా ఏర్పాటు చేయమని కోరారు బాబాజీ. సందర్భవశాత్తూ అతడి పూర్వచరిత్ర చెప్పారు. బాబాజీ తీర్థయాత్రలో ఉండగా, అతడు రాళ్ళు రువ్వించుకోబడుతున్న పిచ్చివాడుగా తటస్థపడ్డాడట. బాబాజీ అతడి దురవస్థ చూడలేక, మూలికా ప్రభావంతో అతడి పిచ్చి పోగొట్టారట. అప్పటినుండీ బాబాజీని ఆశ్రయించి ఉన్నాడట. తనపేరు గోపీనాథ్ అనీ, తనకు భార్య ఉందనీ, తలిదండ్రులు ఉన్నారనీ చెప్పాడట. బాబాజీ ఒకటి రెండుసార్లు అడిగారటకూడా – ఇంటికి వెళ్ళకూడదా అని. ఆ మాట వచ్చినప్పుడు అతడు మౌనం వహించేవాడట. పూర్వ జీవితం విస్మరించడానికే కావచ్చు – సత్యానంద్ పేరుతో వ్యవహరింపబడుతూ బాబాజీ శిష్యుడుగా ఉండిపోయాడు. అతడి కథ వింటే శ్యామసుందరి భర్త యితడేనని తోచిపోయింది.

"ఇంట్లో అమ్మనడిగి తిరిగివచ్చి ఇతడిని తీసుకుపోతానని చెప్పివచ్చాను."

అతడు వచ్చి ఆ విషయం అమ్మతో ఎందుకు చెప్పలేదో మాయకు తెలుసు. అతడు ఎంత అవజ్ఞతగానైనా ప్రవర్తించనీ – తప్పు హృదయపూర్వకంగా ఒప్పుకొన్నప్పుడు ఆమె తల్లిగానీ, దేవుడుగానీ, శత్రువుగానీ క్షమనే శిక్షగా విధించి ఊరుకొంటారు. మాయకూడా అంతే చేసింది. "ఉదయం వెళ్ళి సత్యానంద్‌ను ఇక్కడికి తీసుకువచ్చెయ్యి. ఇక వెళ్ళి పడుకో."

సౌమిత్రి హృదయం యిప్పుడు భారరహితంగా ఉంది. ప్రశాంత చిత్తంతో పక్కను చేరాడు.

కనుచీకటి ఉండగానే బాబాజీ శిష్యుడు మహేశ్ వచ్చాడు: "సత్యానంద్ పరిస్థితి రాత్రి చాలా ప్రమాదంగా పరిణమించింది. బాబాజీ మీకు తిరిగి మరొకసారి గుర్తుచేసి రమ్మన్నారు. మీ రందుకు పూనుకోకపోతే మరెవరికైనా అప్పగించుతామన్నారు."

"ఉదయం అబ్బాయిని పంపించాలనే అనుకొన్నాను. నువ్వే వచ్చావు. అంతటి విపత్కర పరిస్థితిలో దిక్కులేనివారిని ఆదుకొనకపోతే మా జన్మ లెందుకు?" నొచ్చుకొంటూ అన్నది మాయ. 'ఈ జ్వరం ఊదెయ్యడం బాబాజీకి ఎంతలో పని! ఎంతటి మహిమాన్వితులైనా సాధ్యమైనంతమట్టుకు లోకసహజంగా తిరుగుదామంటారు!' అని తలపోసింది.

## 8

'అనుమానం పెనుభూతం' అని ఊరికే అనలే దనిపిస్తుంది - రేవతిని చూస్తే. సౌమిత్రి కంటబడితే ఆమె రాక్షసే అవుతుంది. నోటితో తీర్చుకోలేని కసి చూపులతో, చేతులతో తీర్చుకోవాలని చూస్తుంది. ఒకసారి అతడిమీదికి కోతిలా ఎగబడి గోళ్లతో రక్కబోయేసరికి మాయ పరిగెత్తివచ్చి విడిపించింది.

కొడుకూ - మేనకోడలి పరిస్థితి చూస్తుంటే పిచ్చెత్తిపోతున్నట్లుంది మాయకు. ఇంతటి మనస్సంకటం తను జన్మలో అనుభవించలే దనుకొంటున్న దామె. 'రేవతి అనుమానాన్ని ఏ విధంగా పోగొట్టగలను? ఛీ, ఛీ! ఇంత సిగ్గు విడిచిన విషయ మేముంటుంది!' అనుకొంటున్న దామె. అక్కడికీ ఒకసారి అన్నది- "నీ బావ అలాంటివాడు కాదు, రేవతీ! పిచ్చి పిచ్చి అనుమానాలు పెట్టుకోవద్దమ్మా!" అని.

"నన్ను మాయపుచ్చబోకు" అన్నట్లు చూసి ముఖం విసురుగా తిప్పేసుకొంది రేవతి.

శ్యామసుందరిని రేవతి గది ఛాయలకే రానివ్వడంలేదు మాయ. వెర్రి అనుమానాలతో శ్యామసుందరిని ఎక్కడ అవమానిస్తుందో నని ఆమె భయం.

ఒళ్ళు వెచ్చబడడంతో ప్రారంభమయిన జ్వరం క్రమంగా టైఫాయిడ్‌లోకి దించివేసింది రేవతిని. మాయ ఎప్పుడూ ఆమె దగ్గరనుండి కదిలేదికాదు. సౌమిత్రి కాలేజీ నుండి వచ్చాక రేవతి ఎంత చిరచిరలాడినా, పళ్ళరసం అందీయడంలోనూ, మందు వేసి ఇవ్వడంలోనూ తల్లికి సాయంగా వెళ్ళేవాడు.

టైఫాయిడ్‌కు మందిచ్చాడేగాని, రేవతి మనోజాడ్యానికి మందివ్వలేదు డాక్టరు. ఇవ్వలేడుకూడా! దినదినానికీ కృశించిపోయి, అస్థిపంజరంలా అయిపోయినది రేవతి. ఆ ఎముకలగూడులోనూ సౌమిత్రిని చూస్తే క్రోధాసహ్యాలు బుస్సుమంటూనే ఉన్నాయి! ఆమె పెదవులమీది కాఠిన్యాన్నీ, కళ్ళల్లోని ఎర్రదనాన్నీ చూచినప్పుడు సౌమిత్రి బాధగా అనుకొనేవాడు - 'నువ్వు కూడా నన్ను అన్యాయం చేసి పోకు, రేవా!' అని. హాయిగా జీవితప్రవాహం ఒడ్డున నడుస్తున్నవాడు, శ్యామసుందరితో ప్రణయానుబంధం, తరువాత అది భగ్న మవడం- అతడిని ఎత్తి ప్రవాహంలోకి విసిరివేసినట్లయింది. తల్లిచేత తనకు వధువుగా నిర్ణయింపబడిన రేవతి తనను ఒడ్డుకు చేర్చగలనావలా తోస్తూఉన్నది. మనస్ఫూర్తిగా ఆమె సాహచర్యాన్ని వాంఛిస్తున్నాడతడు. రేవతి విముఖత, విరసం చూస్తూ ఉంటే ఒడ్డుమీదపడిన చేపలా గిలగిలలాడిపోతున్న దతడి మనసు.

అదే ఇంటిలో మరొకగదిలో మృత్యుముఖంలో ఉన్న సత్యానంద్‌ని యివతలికి తీసుకురావడానికి అహోరాత్రాలు శ్రమిస్తున్నది-మాయచేత అతడి సేవకై నియమింపబడిన శ్యామసుందరి. ఇరవై రోజుల తరువాత మృత్యుకోరలనుండి పీల్చి పిప్పి చేయబడి జీవాలతో బయటపడ్డాడు సత్యానంద్. శ్యామసుందరి ఆసరాలేనిదే లేచి కూర్చొనలేనివాడు, మెల్లిగా మంచం దిగి గోడను పట్టుకొని వెళ్ళి కిటికీ దగ్గర కూర్చుంటున్నాడు. డాక్టరు సలహాతో ఉదయం, సాయంకాలం శ్యామసుందరి భుజం ఆసరాగా చేసుకొని తోటలోకి నెమ్మదిగా నడచివెళ్లేవాడు.

* * *

తోటమాలి మొక్కలకు నీళ్ళు తడుపుతున్నాడు. మట్టివాసనతో, విరుస్తూన్న పూలసువాసనతో చల్లగా సాగుతున్నాయి సంధ్యగాలులు. సత్యానంద్‌ను సిమెంట్ బెంచీమీద కూర్చోజేసి వెళ్ళిపోయింది శ్యామసుందరి.

శ్యామసుందరి యందు కృతజ్ఞతాభరితమైపోయింది సత్యానంద్ మనసు. ఆమె తనకు చేసిన సేవలకు చచ్చి ఆమె కడుపున పుట్టి, ఋణం తీర్చుకోవా లనిపిస్తూంది. శ్యామసుందరిని చూస్తూ ఉంటే చటుక్కున తన భార్య గుర్తు కొస్తూంది. తీర్చిదిద్దిన కనుబొమలూ, చేరడేసి కళ్ళూ, నవ్వితే సొట్టలుపడే పాలబుగ్గలూ, బంగారు వన్నె శరీరమూ - పన్నెండేళ్ళ వయసులోని తన భార్య ఈ పాతికేళ్ళ యువతిలో లీలగా గోచరమౌతూంది. ఏకాదశినాటి రాత్రి మాయాదేవితో బాబాజీ దర్శనానికి వచ్చిన ఆమెను చూడగానే చప్పున తన భార్య రూపం కన్నుల్లో మెదిలి, ఒకసారి చూడాలన్న కోరిక గాఢంగా కలిగింది. బాబాజీ ఒకటి రెండుసార్లు అడిగాడు కూడా-ఇంటికి వెళ్ళావా అని. కాలేజీనుండి ఒకనాడు హఠాత్తుగా మాయమైపోయి, మతిచెడి ఎక్కడెక్కడో తిరిగి, బాబాజీ కారుణ్యంలో తిరిగి మనిషిగా మారిన తాను పదెనిమిదేళ్ళ తరువాత నేను మీ కొడుకునని తలిదండ్రుల ఎదుటికి, నేను నీ భర్తనని భార్య ఎదుటికి ఏ విధంగా వెళ్ళగలడు? ఎవరి హృదయాలు ఏ విధంగా మారి ఉన్నాయో?

అప్పుడప్పుడూ భార్యనుచూచిరావాలన్న కోరిక కలిగినా, బాబాజీ సాన్నిధ్యంలో, వారి సేవలో వెంటనే సమసిపోయేది.

ఈ అపరిచిత సేవా మూర్తి ని చూస్తూంటే, భార్యను చూచి రావాలన్న కోరికబలీయమైపోయింది.' బాబాజీఅనుజ్ఞ తీసుకొని వెళ్ళాలి. ఆమె కళ్ళలో పడకున్నా, ఆమెతో సంభాషించకపోయినా చాటుమాటుగానైనా ఆమెను చూచి రావాలి!' అనుకొన్నాడు సత్యానంద్.

సంధ్య దీపాలు వెలిగిస్తూనే వచ్చింది శ్యామసుందరి, అతడిని ఇంట్లోకి తీసుకుపోడానికి.




"ఇంకా మీకు శ్రమ ఇవ్వాలని లేదు. మెల్లగా నడవడానికి ప్రయత్నిస్తాను!" చిరుహాసంతో అన్నాడు సత్యానంద్.

"సేవాధర్మంలో శ్రమ అన్నమాటకు అర్థం లేదు," అన్నది శ్యామసుందరి.

"మీకు ఏ విధంగా కృతజ్ఞతలు తెలుపుకోవాలో తెలియడం లేదు."

శ్యామసుందరి వెంటనే అందుకొని "ఆ అవసరం లేదు. సేవాభావంతో చేసిన వారి సేవలకు కృతజ్ఞతలూ, ప్రతిఫలాలూ అవసరం లేదు," అన్నది.

"మీ పేరు కూడా నా కింతవరకు తెలియకపోవడం దురదృష్టంగా భావిస్తున్నాను. మీరు మాయాదేవికి ఏమౌతారు?" స్నేహ స్నిగ్ధ కంఠంతో ప్రశ్నించాడు సత్యానంద్.

"మానవజాతి మమతానుబంధంలో మనిషికి మనిషి ఏమౌతాడో నేను వీరి కుటుంబానికి అదే అవుతాను" అని నవ్వి, "శ్యామసుందరి నా పేరు," అని చెప్పింది.

'నా భార్య పేరుకూడా శ్యామసుందరే!' అనా లన్నంత ఆనందోత్సాహాలు కలిగాయి సత్యానంద్‌లో. మర్యాదగా ఉండదని పెదవులు బిగబట్టాడు. "తీవ్రమైన జ్వరంలో పడి మూలుగుతూంటే బాబాజీ జప తప అనుష్టానాలకు భంగకరంగా ఉంటుందని 'ఎక్కడికైనా పంపించండి, బాబాజీ!' అని చెప్పాను. ఈ చోటు చూసి అనుకోని అదృష్టం ప్రాప్తింప జేశారు బాబాజీ."

సత్యానంద్ మాటకు శ్యామసుందరి చిరుహాసం చేసి "ఇందులో అదృష్ట మేమున్నది?" అంది.

"నిస్వార్థమైన ఒక యువతి సేవలందుకొనడం అదృష్టమనే భావిస్తున్నాను."

సత్యానంద్ కనుబొమపై పుట్టుమచ్చ చూసినప్పుడల్లా శ్యామసుందరిని అనుమానం పీడిస్తూనే ఉంది. సత్యానందుడికి స్పృహ లేనప్పుడు బాబా ఒకసారి వచ్చారు. శ్యామసుందరి సేవలు చూచి, ప్రసన్న కంఠంతో "నీ సేవలకు అతడిలోని భగవంతుడు తప్పక మెచ్చుతాడు శ్యామసుందరీ" అన్నారు.

బాబాజీని అడిగి సంగతి తెలుసుకోవాలనుకొంది గాని అవకాశం కలుగలేదు.

"ఇతడినే అడిగేస్తే సరి. అనుమాన నివృత్తి అయినా అవుతుంది. ఇందులో అబద్ధం ఆడవలసిన అవసరం రాదుకదా ఇతడికి?' అనుకొని ధైర్యం చేసింది శ్యామసుందరి. "బాబాజీ శిష్యులుగా చేరకముందు మీ పూర్వ నామధేయం ఇది కాకుండవచ్చు."

"నిజమే. నా మొదటి పేరు గోపీనాథ్.'

ఆ పేరు వినడంతో ఉత్తేజితురాలైపోయింది శ్యామసుందరి. "మీకు వివాహం..." ఆతరువాత పూర్తి చెయ్యనేలేదు.

"వివాహ మైంది. ఆమెను విడిచివచ్చినప్పుడు పన్నెండేళ్ళు. ఆమె పేరుకూడా శ్యామసుందరే."

"నేను మీ..." ఆనందంతో గొంతు పట్టుకొంది. అతడిపాదాలు చుట్టేసి "నేను జ్ఞాపకమున్నానా?" అన్నది గాద్గదికంగా.

అతడికీ మాటలు రావడంలేదు. భార్య శిరసుమీద చెయ్యుంచి మెల్లగా నిమురుతూండిపోయాడు. అతడి చెయ్యి వణుకుతూంది.

దీర్ఘకాల వియోగానంతరం కలుసుకొన్న మిథునం ప్రేమానందాశ్రువులు రాలుస్తూ ఎంతసేపు ఉండిపోయారో తెలియదు. "శ్యామసుందరీ!" అన్న మాయ పిలుపుతో ఈ లోకంలో పడ్డారు.

"వీరు నావారేనమ్మా!" ఆనందోద్వేగంతో చెప్పింది శ్యామసుందరి.

"అతడు నీ భర్తని నాకు తెలుసు," అని నవ్వింది మాయ.

"ముందే నీకు తెలుసా, అమ్మా?" ఆశ్చర్యపోయింది.

"సౌమిత్రికికూడా తెలుసు."

## 9

పక్షం, ఇరవైరోజుల తరువాత ఈవేళ ఉదయంనుండి కొంచెం తెలివిగా ఉంది రేవతి. శుష్క నేత్రాలలో కాంతి విరిసింది. ఎండిపోయిన పెదవులపైన చిరునవ్వు తొంగి చూస్తూంది. "హమ్మయ్య! ఇక ఫర్వాలేదు," అనుకొన్నది మాయ. ఇన్నాళ్ళ తరువాత ఆమె హృదయభారం తీరినట్లయింది. సౌమిత్రిని కూర్చోబెట్టి, సంతుష్ట హృదయంతో స్నానాధికాలు ముగించుకొని దైవమందిరంలో ప్రవేశించింది. ఇద్దరూపట్టి లేపి కూర్చోబెట్టి వెనుకొకరు ఆనుకొంటేనేగాని కూర్చోలేని రేవతి, తనే అవలీలగా లేచి కూర్చుంది.

"పడిపోతావ్. పడుకో, రేవా!"

రేవతి తల అడ్డంగా ఊపి, దిగ్గున మంచం దిగింది. నడవడానికి కరువుగొన్నట్లుగా గదినిండా గంతులు వేస్తూ, సంతోషం మించిన పసిపాపలా కేరింతలు కొడుతూఉంది. సౌమిత్రి కళ్ళప్పగించి చూస్తూండిపోయాడు, ఏదో ఊహించుకొని వికటంగా నవ్వుతూన్న ఆమెనూ, ఆమె వింత ప్రవర్తననూ.

అంతలోనే అలుకవచ్చినట్లుగా గోడకు చేరబడింది. సౌమిత్రి పట్టుకొని మంచం దగ్గరికి నడిపించబోయాడు. కళ్లు తాటికాయలంత చేసి పళ్లు పటపట కొరికింది. పిడికిళ్లు బిగించి కొడుతుందేమోనన్నట్లు భీతావహం కలిగించింది. నిశ్చేష్టుడై పోయాడు సౌమిత్రి. క్రమంగా ఉద్రేకం తగ్గిపోయింది రేవతిలో. కళ్లు వాలిపోతున్నాయి. ఆమె శరీరం చల్లబడిపోతూ అతడి చేతుల్లో వ్రేలాడిపోయింది.

"అమ్మా! రేవా!" గావుకేక పెట్టాడు సౌమిత్రి.

అదురుతున్న గుండెలతో ఆరాధన మధ్యలోనే ఆపి పరిగెత్తివచ్చింది మాయ. రేవతి మంచంమీదికి చేర్చబడింది. మాయ ఆమె చెవిలో నోరుపెట్టి, "నీ అనుమానానికి నువ్వు బలైపోతున్నావు, పాపాత్మురాలా! నీ బావా, శ్యామసుందరీ పాపరహితులు. అనుమానం తీర్చుకొనిపో. ఈ అనుమాన భారంతో చచ్చినావంటే పుట్టుగతులుండవు నీకు!" అన్నది. ఆ మాటలు గోవిందనామ మంత పని చేస్తాయని మాయ నమ్మకం. కాని, ఆ మాట చెవిని పడకముందే తన అనుమానం తన వెంటే తీసుకొని తల్లీ కొడుకులను దుఃఖసాగరంలో ముంచి వెళ్ళిపోయింది రేవతి.

"నువ్వుకూడా నన్ను అన్యాయం చేసిపోయావా, రేవా?" రేవతి వక్షంమీద తలపెట్టి గొల్లుమన్నాడు సౌమిత్రి.

## 10

భర్తతో వెళ్ళిపోతూ ఉంది శ్యామసుందరి. చెప్పడానికి మాయ గదిలోకి వెళ్ళింది. ముఖం నిండా కొంగు కప్పుకొని ఉంది మాయ.

"వెళ్ళి వస్తానమ్మా." మాయ పాదాల మీదికి వంగింది శ్యామసుందరి.

గట్లు త్రెంచుకొంది మాయ దుఃఖం. "నా కొడుకు ఏమైపోతాడు, శ్యామసుందరీ? ఈ జన్మలో తిరిగి మనిషౌతాడా, అమ్మా?" గుండెలు బాదుకొంటూ రాగాలు కట్టింది. "నువ్వు కొన్నాళ్లు ఉండిపోరాదా, అమ్మా? వాడిని మనిషిని చేయగల శక్తి నీ కొక్కదానికే వుంది."

శ్యామసుందరి ముఖం పాలిపోయింది. "ఏ స్థానంలోవుండి అతడిని మనుషుల్లోకి తీసుకురావాలి? తన మీద అతడు మరొక మమత పెంచుకోవడం జరిగితే మరో దెబ్బ తగులుతుంది కదా?"

నిగ్రహించుకొంటూ అన్నది మాయ: "నా దుఃఖమే చూసుకొంటున్నాను. మీ వదిన ఏ విధంగా ఉందో? నీ అత్త మామలే విధంగా ఉన్నారో? నువ్వు భర్తను తీసుకొని వెడితే వారెంత ఆనందిస్తారో? వెళ్ళమ్మా. వెళ్ళొద్దనడానికి నాకు నోరేది?" అని, అంతలోనే అధైర్యపడిపోతూ "నా కొడుకు మృదుహృదయుడు. వాడీ దెబ్బనుండి కోలుకోవడం అసాధ్యమే" అన్నది.

శ్యామసుందరి గదినుండి వెలుపలికి వచ్చింది. ఆమెను సాగనంపడానికికూడా గది విడువలేదు మాయ.

'సౌమిత్రిబాబు ఎక్కడ?' అతడినుండి వీడ్కోలు తీసుకోవలసిన క్షణం ఎంతటి దుర్భరమైనదో ఊహిస్తూ, అతడి గదికేసి సాగింది శ్యామసుందరి.

సౌమిత్రి కిటికీదగ్గర కూర్చొని వెలుపలికి శూన్యదృక్కులు బరుస్తున్నాడు. అంతులేని దుఃఖసాగరంలో మునిగి నిండా నీళ్లు మింగి అడుక్కు పట్టిపోయాడు. తేలడం తేలడం యిక జీవరహితంగానే నేమో!

"సౌమిత్రిబాబూ!" భారహృదయంతో పిలిచింది.

"వెళ్ళిపోతున్నావా, శ్యామా!" ఎదలోని ఆవేదనంతటినీ ప్రతిధ్వనింపజేస్తూ ఆర్ద్రకంఠంతో అన్నాడు. కళ్ళల్లో నీళ్లు సుళ్లు తిరిగాయి.

"ఇంజను ఒకటి చిక్కింది. ఈ జీవితపు డబ్బాను తగిలిస్తాను. ఇంజను ఎటు తీసికెళ్తేఅటు వెడుతుంది నిర్లిప్తంగా. ఇంజను ఆగిపోయినచోట అక్కడ పని తీరిపోతుంది దీనికి' అని దీర్ఘంగా నిశ్వసించి, అప్పుడు తిరిగివస్తుంది మీదగ్గరికే. మీలో చూచిన శ్యామసుందరుని ఆరాధించడానికి మీగోపిక తిరిగి వస్తుంది మీ దగ్గరికే" అన్నది వణుకుతున్న పెదవులతో.

ఒక్క ఉదుటున లేచి శ్యామసుందరి ముందు నిలిచాడు సౌమిత్రి, "నిజంగా

వస్తావా, శ్యామా? అయితే మాట యివ్వు!" హస్తం చాపాడు.

కన్నీటి ముఖాన్ని పక్కకు తిప్పుకొని, అతడి చేతిలో చెయి వేసింది, "నీలోని నా పరమాత్మ సాక్షిగా!" అన్నది.

"శ్యామసుందరీ!" ప్రయాణానికి సిద్ధమైఉన్నభర్తపిలిచాడు, గదివెలుపలనుండి.

సౌమిత్రి, ఆమె బుగ్గలమీద తెగిన ముత్యాల సరాల్లా జారుతున్న కన్నీటిని తుడిచి, చుబుకం ఎత్తి పట్టుకొని కళ్లలో కళ్ళుపెట్టి కరుణాపూర్వకంగా అన్నాడు: "సుఖంగా వెళ్ళిరా. మాట మరిచిపోవద్దు. నేను నీకోసం ప్రతీక్షిస్తూ ఉంటాను."

మౌనంగా తలూచి, బరువుగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది శ్యామసుందరి.

సౌమిత్రి ప్రతీక్షిస్తూ ఉంటాడు. శ్యామసుందరి వస్తుంది!

నిండుఆమావాస్య నిశిలో నక్షత్రంవలె, అతడి వియోగ విషాద తిమిర ప్రభ జీవితంలో ప్రతీక్షాసుఖం ఒక కాంతికిరణమై వెలుగుతూఉంది!

